RNI TELTEL/2024/89620

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 39, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, బుధవారం - 14 - మే - 2025 , వెల రూ.5/-

## ఈ నెల 18న మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో




పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగానికి రెడీ అవుతున్న ఇస్రో

రీశాట్-1బి శాటిలైట్ ను కక్ష్యలో ప్రవేశపెట్టనున్న ఇస్రో

సైనిక దళాలకు వ్యూహాత్మకంగా ఉపయోగపడనున్న రీశాట్-1బి

## ఇంజినీరింగ్ అర్హతతో ఆర్మీ కొలువు... ప్రారంభం నుంచే లక్ష జీతం!



బీటెక్‌తో సైన్యంలోకి...

టీజీసీ దరఖాస్తుల ఆహ్వానం

అవివాహిత పురుష అభ్యర్థులు అర్హులు

దరఖాస్తుకు రుసుము లేదు

శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదా...

ఆకర్షణీయమైన వేతనం.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ మే 29

2లో

న్యూఢిల్లీ : ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న ప్రతిభావంతులైన యువకులకు భారత సైన్యంలో చేరి దేశానికి సేవచేసే

## సీబీఎస్ఈ 10, 12 తరగతి ఫలితాలు వచ్చేశాయ్..

సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో విజయవాడ టాప్



సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో 93.66శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు వెల్లడి

45వేల మందికి పైగా విద్యార్థులు 95శాతం స్కోరు సాధించారు.

## కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలపై హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు




- బీఆర్ఎస్‌లో విభేదాలు లేవన్న హరీశ్ రావు
- కేటీఆర్‌కు పార్టీ బాధ్యతలు ఇస్తే స్వాగతిస్తానన్న మాజీ మంత్రి
- కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- కాంగ్రెస్ హామీల వైఫల్యంపై తీవ్ర విమర్శలు
- ఎన్నికలొస్తే బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా

# వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

- మన డ్రోన్లు శత్రువులను మట్టికరిపించిన వేళ ఆ నినాదం మార్మోగింది
- ఎస్-400 ముందు సగర్వంగా నిలబడి సెల్యూట్ చేసిన ప్రధాని మోదీ
- పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో జవాన్లను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- భారత్ మాతాకీ జై' నినాదం శత్రువులను వణికిస్తోందని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి భారత పరాక్రమం తెలిసిందన్న ప్రధాని
- భారతీయ మహిళల జోలికొస్తే శత్రువులను ఇంట్లోకి చొరబడి నాశనం చేస్తామని హెచ్చరిక
- ఎస్-400 ధ్వంసం అంటూ పాక్ చేసిన ఆరోపణలను ఖండించిన ప్రధాని
- అదంపూర్ వైమానిక స్థావరం సందర్శన... ఎస్-400 వద్ద మోదీ ఫోటోలు



న్యూఢిల్లీ : పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక దళ స్థావరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించారు. అక్కడ సైనికులను ఉద్దేశించి ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత సైన్యం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మన డ్రోన్లు, క్షిపణులు శత్రువులను మట్టికరిపించిన వేళ 'భారత్ మాతాకీ జై' నినాదం వారి చెవుల్లో మార్మోగిందని అన్నారు. 'భారత్ మాతాకీ జై' నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని, ఈ నినాదం శత్రువుల వెన్నులో వణుకు పుట్టిస్తోందని వ్యాఖ్యానించారు.

2లో

## ఏపీ సైనిక్ స్కూళ్లలో తెలంగాణ వారికి అవకాశం కల్పించాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్




తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో స్థానికత కల్పించాలని డిమాండ్

దేశంలోని అనేక రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయన్న మంత్రి

తెలంగాణలోనూ తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

కిషన్ రెడ్డి, బండి సంజయ్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నూతన సైనిక్ స్కూల్ నెలకొల్పే వరకు, ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూళ్లలో తెలంగాణ విద్యార్థులకు స్థానిక హోదా కల్పించాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.




బహుజన సాధికారతకు

## మరో మెట్టు!

దేశమంతా బీసీ చైతన్యం రాజుకుంటోంది

బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నట్లుగా అన్నింటికీ రాజ్యాధికారమే అసలు 'కీ'.

## చార్మినార్ దగ్గర సందడి చేసిన అందాల భామలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మిస్ వరల్డ్ 2025' పోటీలలో భాగంగా మంగళవారం.. 190 దేశాలకు చెందిన




అందాల భామలు చార్మినార్ దగ్గర సందడి చేశారు. ఇక్కడి (చార్మినార్) నుంచి వీరు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. రాత్రికి చౌమహల్లా ప్యాలెస్‌లో డిన్నర్ ఏర్పాటు

## ఈసారి ముందే... అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు

వేసవి నుంచి ఉపశమనం...

వేగంగా కదులుతున్న నైరుతి రుతుపవనాలు

దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవుల వద్ద విస్తరించిన రుతుపవనాలు

మే 27 నాటికి కేరళను తాకే అవకాశం




## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

- పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి
- నారా లోకేశ్ వినూత్న నిర్ణయం
- వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు




అమరావతి : రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్



విజయవాడ: కృష్ణాజిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్ వచ్చింది. సత్యవర్ధన్ కేసులో వంశీకి బెయిల్ మంజూరు చేసింది విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు. రెండేళ్ల క్రితం గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేశారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై బీఎన్ఎస్ క్లాజ్ 140 (1), 308, 351 (3) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. దీనిలో భాగంగా గత ఫిబ్రవరిలో వంశీని అరెస్ట్ చేశారు. తాజాగా వంశీకి బెయిల్ మంజూరు చేసింది కోర్టు. రూ. 50 వేలతో పాటు రెండు షురీటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. వంశీతో పాటు మరో నలుగురకి బెయిల్ వచ్చింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ఈ రోజు(మంగళవారం) కోర్టుకు హాజరయ్యారు. వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిసన్ పై విచారణ చేపట్టిన ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు.. బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# మన ఖజానా పెరగాలి

## అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

- రాష్ట్ర ఆదాయానికి సీఎం చంద్రబాబు వ్యూహం
- లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ
- పన్ను ఎగవేతలకు టెక్నాలజీతో చెక్!
- ఎర్రచందనం విక్రయంపై ప్రత్యేక కమిటీ




అమరావతి : రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు. పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో 'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత

## మురళీ నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్న జగన్

- వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- వైసీపీ తరపున వీర జవాన్ కుటుంబానికి రూ. 25లక్షలు ఇస్తానని వెల్లడి
- మురళీ నాయక్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందన్న వైసీపీ అధినేత




అమరావతి : దాయాది పాకిస్థాన్ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి

# ఈ నెల 18న మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) వేదికగా ఈ నెల 18వ తేదీ ఉదయం 6.59 గంటలకు పీఎస్ఎల్వీ-సీ61 వాహకనౌకను ప్రయోగించనున్నారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరగనున్న ఈ ప్రయోగం ద్వారా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిద్దుకున్న భూ పరిశీలన ఉపగ్రహం 'రీశాట్-1బీ'ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శాస్త్రవేత్తలు చురుగ్గా పూర్తి చేస్తున్నారు. ఈ రీశాట్-1బీ ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ (సార్) దీని ప్రధాన ప్రత్యేకత. ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుండా, ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని అత్యంత స్పష్టతతో కూడిన (హై-రిజల్యూషన్) చిత్రాలను తీయగలదు. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ ఉపగ్రహం అందించే సమాచారం భారత సైనిక దళాలకు అత్యంత వ్యూహాత్మకంగా ఉపయోగపడనుంది. దేశ భద్రత, ముఖ్యంగా సైనిక అవసరాలకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించడంలో రీశాట్-1బీ కీలక పాత్ర పోషించనుంది. ఉగ్రవాదుల స్థావరాలు, వారి కదలికలను పసిగట్టడంతో పాటు, సరిహద్దు ప్రాంతాలలో శత్రు సైన్యాల కార్యకలాపాలను కూడా ఇది నిశితంగా పరిశీలించి, అధిక రిజల్యూషన్ ఛాయాచిత్రాలను అందించగలదు.

## ఇంజినీరింగ్ అర్హతతో ఆర్మీ కొలువు... ప్రారంభం నుంచే లక్ష జీతం!

న్యూఢిల్లీ : ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న ప్రతిభావంతులైన యువకులకు భారత సైన్యంలో చేరి దేశానికి సేవచేసే సువర్ణావకాశం వచ్చింది. ఇండియన్ ఆర్మీ, ప్రతిష్ఠాత్మక టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (టీజీసీ-140) ద్వారా అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ కోర్సు ద్వారా ఎంపికైన వారు శిక్షణ అనంతరం నేరుగా లెఫ్టినెంట్ హోదాతో సైన్యంలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగంలో చేరే అద్భుతమైన అవకాశం ఇది. వీరికి ప్రారంభం నుంచే నెలకు రూ.1 లక్షకు పైగా వేతనం అందుతుంది.

అర్హతలు మరియు దరఖాస్తు ప్రక్రియ

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి నిర్దేశిత ఇంజినీరింగ్ విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులైన వారు లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న అవివాహిత పురుషులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్ పోస్టులకు ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ) పూర్తిచేసిన వారు కూడా అర్హులే. అభ్యర్థులు జనవరి 1, 2025 నాటికి 20 నుంచి 27 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి, అంటే జనవరి 2, 1998 మరియు జనవరి 1, 2005 మధ్య జన్మించిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మే 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకపోవడం గమనించదగ్గ విషయం.

ఎంపిక విధానం మరియు శిక్షణ

అభ్యర్థుల ఇంజినీరింగ్‌లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసి, సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్బీ) ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఈ ఇంటర్వ్యూలు బెంగళూరులోని ఎస్ఎస్బీ కేంద్రంలో ఐదు రోజుల పాటు రెండు దశల్లో జరుగుతాయి. మొదటి రోజు స్టేజ్-1 (స్క్రీనింగ్ (ఇంటెలిజెన్స్) పరీక్షలు, ఆపై స్టేజ్-2లో సైకాలజికల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉంటాయి. ఎస్ఎస్బీ ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, తుది ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు జనవరి 2026 నుంచి డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీ (ఐఎంఏ)లో సుమారు ఏడాది పాటు కఠినమైన శిక్షణ ఉంటుంది.

ఉద్యోగ ప్రయోజనాలు మరియు కెరీర్ వృద్ధి

శిక్షణ కాలంలో ప్రతి నెలా రూ.56,100 స్టైపెండ్‌గా అందిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న వారిని లెఫ్టినెంట్ హోదాతో శాశ్వత ప్రాతిపదికన విధుల్లోకి తీసుకుంటారు. లెవెల్-10 ప్రకారం రూ.56,100 మూలవేతనంతో పాటు రూ.15,500 మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇతర అలవెన్సులు కలిపి నెలకు సుమారు రూ.లక్షకు పైగా ఆకర్షణీయమైన వేతనం అందుకోవచ్చు. రెండేళ్ల సర్వీసుతో కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, పదమూడేళ్లకు లెఫ్టినెంట్ కల్నల్ హోదాలు పొందవచ్చు. ఇది పూర్తికాల ఉద్యోగం కావడంతో పదవీ విరమణ అనంతరం జీవితాంతం పింఛను సౌకర్యం కూడా ఉంటుంది.

ఖాళీల వివరాలు (విభాగాల వారీగా)

సివిల్ మరియు అనుబంధ విభాగాలు: 8 కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ / కంప్యూటర్ టెక్నాలజీ / ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్: 6 ఎలక్ట్రికల్ / ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ / అనుబంధ విభాగాలు: 2 ఎలక్ట్రానిక్స్ మరియు అనుబంధ విభాగాలు: 6 మెకానికల్ మరియు అనుబంధ విభాగాలు: 6 ఇతర ఇంజినీరింగ్ విభాగాలు: 2 మొత్తం ఖాళీలు: 30. ఇంజినీరింగ్ పూర్తిచేసి, దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకునే యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.

## సీబీఎస్ఈ 10, 12 తరగతి ఫలితాలు వచ్చేశాయ్..

ఇంటర్నెట్ డెస్క్: దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న సీబీఎస్ఈ 10, 12 తరగతి ఫలితాలు(విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 12వ తరగతి ఫలితాలను విడుదల చేసిన సీబీఎస్ఈ బోర్డు .. మధ్యాహ్నం పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు సీబీఎస్ఈ పది, 12వ తరగతి పరీక్షలు జరగ్గా.. దాదాపు 42లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలు తెలుసుకునేందుకు రోల్ నంబర్, అడ్మిట్ కార్డు ఐడీ, స్కూల్ కోడ్, పుట్టిన తేదీ వంటి వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 18వరకు జరిగిన సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో 93.66శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి 0.06శాతం ఉత్తీర్ణత అధికంగా నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 23,71,939మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1.99లక్షల మందికి పైగా విద్యార్థులు 90శాతానికి పైగా స్కోరు సాధించారు. 45వేల మందికి పైగా విద్యార్థులు 95శాతం స్కోరు సాధించారు. పదో తరగతి ఫలితాల్లో 99.79శాతం ఉత్తీర్ణతతో త్రివేండ్రం రీజియన్ అగ్రస్థానంలో నిలవగా.. ఆ తర్వాత విజయవాడ, బెంగళూరు, చెన్నై, పుణెలు నిలిచాయి.

సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో విజయవాడ టాప్

సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో విజయవాడ 99.60శాతం ఉత్తీర్ణతతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో త్రివేండ్రం (99.32%), చెన్నై (97.39%), బెంగళూరు (95.95%), ఢిల్లీ పశ్చిమ (95.37%) ఉన్నాయి. ఈ ఏడాది మొత్తంగా 16,92,794 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 14,96,307 మంది (88.39శాతం) ఉత్తీర్ణత సాధించారు. గతేడాదితో పోలిస్తే 0.41శాతం ఉత్తీర్ణత పెరిగింది.

## కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలపై హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు న్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెరదించారు. పార్టీలో ఎలాంటి వర్గపోరు లేదని స్పష్టం చేస్తూనే, కేటీఆర్ కు పార్టీ బాధ్యతలు అప్పగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో తనకు, కేటీఆర్‌కు మధ్య విభేదాలున్నాయన్న ప్రచారాన్ని హరీశ్ రావు కొట్టిపారేశారు. ఒకవేళ కేటీఆర్‌కు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే తాను తప్పకుండా స్వాగతిస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, ఆయన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తానని తెలిపారు. "కేసీఆర్‌కు నేను రాముడికి హనుమంతుడిలా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ మాటే నా బాట. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ గీత దాటే ప్రసక్తి లేదు" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని, అందరం కేసీఆర్ నాయకత్వంలోనే కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన తెలిపారు. గతంలోనూ ఈ అంశంపై చాలాసార్లు స్పష్టతనిచ్చానని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోయామని ప్రజలు గ్రహించారని, తిరిగి కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రస్తుత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ సైనిక్ స్కూళ్లలో తెలంగాణ వారికి అవకాశం కల్పించాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నూతన సైనిక్ స్కూల్ నెలకొల్పే వరకు, ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూళ్లలో తెలంగాణ విద్యార్థులకు స్థానిక హోదా కల్పించాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరైన సుమారు 20 వేల మంది తెలంగాణ విద్యార్థులు నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని గుర్తు చేస్తూ, తెలంగాణలో కూడా వీలైనంత త్వరగా ఒక సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు ప్రత్యేకంగా సైనిక్ స్కూల్ లేకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తక్షణమే జోక్యం చేసుకుని, తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి జోక్యంతో సమస్య పరిష్కారమై, విద్యార్థుల ఆందోళన తొలగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వెనకడుగు వేసే ప్రసక్తే లేదు



మొదటి పేజీ తరువాయి

భారత సైన్యం కనబరిచిన అసామాన్య ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని మన సేనలు ప్రతిన బూనాయని తెలిపారు. "మన సైన్యం కనబరిచిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణ్వస్త్రాల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలను మన సైన్యం అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో కూడా 'భారత్ మాతాకీ జై' నినాదాలు మార్మోగాయని, ఆకాశం నుంచి పాతాళం వరకు ఈ నినాదం ప్రతిధ్వనించిందని అన్నారు. ఈ పవిత్ర భూమి నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని అన్నారు. "మీ పరాక్రమంతో 'ఆపరేషన్ సిందూర్' నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ప్రతి భారతీయుడు సైన్యానికి అండగా నిలబడ్డాడు. భారత సేనలకు యావత్ దేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది" అని మోదీ ప్రశంసించారు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం ధరించడం మన సంప్రదాయమని, అదే మన విధానమని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత విషయంలో, ముఖ్యంగా మహిళల గౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచిన దుర్మార్గులను, వారి నట్టింట్లోకి చొరబడి మరీ నాశనం చేశాం" అని ఆయన ఉద్వేగపూరితంగా ప్రసంగించారు.

ఎస్-400 ముందు సగర్వంగా నిలబడి సెల్యూట్ చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : భారత వాయు రక్షణ వ్యవస్థ ఎస్-400ను ధ్వంసం చేశామంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనదైన శైలిలో గట్టి సమాధానమిచ్చారు. మంగళవారం నాడు పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మోహరించి ఉన్న ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు. ఈ చర్య ద్వారా, పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' అనంతరం, పాకిస్థాన్ వైమానిక దళం (పీఏఎఫ్) తమ హైపర్‌సోనిక్ క్షిపణులతో అదంపూర్‌లోని ఎస్-400 వ్యవస్థను ధ్వంసం చేశామని ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నకిలీ వీడియోలను కూడా ప్రచారంలో పెట్టింది. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ అదంపూర్ వైమానిక స్థావరంలో పర్యటించి, అక్కడి వాయుసేన యోధులతో ముచ్చటించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో చురుగ్గా వ్యవహరించిన ఈ వైమానిక స్థావరంపై గత వారం పాకిస్థాన్ దాడికి యత్నించిందని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రధాని పర్యటనకు ముందే, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్ సాగిస్తున్న తప్పుడు ప్రచారాన్ని బట్టబయలు చేసింది. ఎస్-400 వ్యవస్థకు, బ్రహ్మోస్ క్షిపణి స్థావరానికి నష్టం కలిగించామన్న పాక్ వాదనలను తీవ్రంగా ఖండించింది. కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, "పాకిస్థాన్ తమ జేఎఫ్-17 విమానాలతో మా ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను దెబ్బతీశామని చెప్పడం పూర్తిగా అవాస్తవం. అలాగే, సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్ వంటి మన వైమానిక క్షేత్రాలు దెబ్బతిన్నాయని కూడా తప్పుడు ప్రచారం చేశారు. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవి" అని స్పష్టం చేశారు.

ఎస్-400 'సుదర్శన చక్ర' ప్రత్యేకతలు'

ఎస్-400 'ట్రయంఫ్' గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థను రష్యా నుంచి భారత్ సేకరించింది. దీనికి 'సుదర్శన చక్ర' అని భారత్ నామకరణం చేసింది. మహాభారతంలోని సుదర్శన చక్రంలాగే కచ్చితత్వం, వేగం, విధ్వంసక సామర్థ్యం ఈ వ్యవస్థ సొంతం. రష్యాకు చెందిన అల్మాజ్-ఆంటెయ్ సంస్థ అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, ప్రపంచంలోని అత్యంత ఆధునిక క్షిపణి వ్యవస్థల్లో ఒకటి. 2018లో రష్యాతో 5.43 బిలియన్ డాలర్ల ఒప్పందం ద్వారా భారత్ ఐదు ఎస్-400 యూనిట్లను సమకూర్చుకుంది. మొదటి వ్యవస్థను 2021లో పంజాబ్‌లో మోహరించారు. ఇది 400 కిలోమీటర్ల దూరంలోని గగనతల లక్ష్యాలను ఛేదించగలదు, 600 కిలోమీటర్ల దూరంలోని ముప్పులను గుర్తించగలదు. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులతో సహా వివిధ రకాల లక్ష్యాలను ఇది ఎదుర్కోగలదు. అత్యాధునిక ఫేజ్డ్-అర్రే రాడార్‌తో, ఏకకాలంలో 100కు పైగా లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. కీలక సైనిక, పౌర ఆస్తుల రక్షణలో ఇది భారత గగనతల రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది.

## బహుజన సాధికారతకు మరో మెట్టు!

హైదరాబాద్ : ఇది బీసీల కాలం. ఇది బీసీ శతాబ్దం. ఇది బీసీ చైతన్యం వెల్లివిరుస్తున్న కాలం. దేశానికి స్వాతంత్ర్యం వస్తే బహుజనులకు ఏమిస్తారో చెప్పండని 150 ఏళ్ళ క్రితమే మహాత్మా జ్యోతిబా ఫూలే వేసిన ప్రశ్నకు నేటికీ భారత పాలకులు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దేశమంతా బీసీ చైతన్యం రాజుకుంటోంది. బీసీలు నిప్పుల కుంపట్లయి భగ్గుమంటున్నారు. దేశమంతా బీసీ కులగణన చేయాలని బీసీ సంఘాలు, సామాజిక ఉద్యమకారులు కోరు తున్నారు. అనేక రాష్ట్రాలు తమ తమ అసెంబ్లీ లలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయి. రామస్వామి పెరియార్ తమిళనాడులో జరిపిన అలుపెరుగని పోరాటాలకు గుర్తుగా బీసీలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లలో 69 శాతం రిజర్వేషన్లు ఆ రాష్ట్రంల్లో అమలు లోకి వచ్చాయి. జనతా పార్టీ 'బీపీ మండల్' కమిషన్ వేస్తే జనతాదళ్ పాలనలో ప్రధాని వీపీ సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ తీర్మానించారు. మండల్ కమిషన్ అమలులో జరిగిన ఘర్షణల అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే పీవీ నరసింహా రావు ప్రభుత్వం మండల్ సిఫారసులను అమలు చేసింది. తమ జనాభా నిష్పత్తి ప్రాతిపదికన రిజర్వేషన్లు పొంది చట్టసభల్లోకి అడుగు పెట్ గలిగినప్పుడే బీసీలకు సంపూర్ణ న్యాయం వచ్చినట్లు, స్వాతంత్ర్యం లభించినట్లు అవు తుంది. బీసీ సామాజిక వర్గాలు సుదీర్ఘకాలం చేసిన పోరాటాలకు ఫలితం దక్కినట్లవుతుంది. ఇది జరగడానికి బీసీ కుల గణన చేయటం తొలిమెట్టు అవుతుంది. ఆ పనికి ఇంతకాలానికి కేంద్ర ప్రభుత్వంముందుకు వచ్చినందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, అన్ని బీసీ సామాజిక వర్గాలు ముక్తకంఠంతో అభినందిస్తున్నాయి. హర్షం వ్యక్తం చేస్తున్నాయి.దేశంలో రావాల్సిన విప్లవం ఏదైనా ఉంటే అది బీసీ విప్లవమే! పాలకులు చాలావరకు ఏదో ఒక రకంగా బీసీ చైతన్యాన్ని అణచి వేసినవాళ్ళే. బీసీలకు పాలించే లక్షణాలు లేవనీ, వారిని ఏవో కొన్నిసంక్షేమ పథకాలను అనుభవించడానికే పరిమితం చేశారు. ఈ పెత్తందార్లు ఇప్పటికీ బీసీలు ఐక్యం కారని గట్టిగా నమ్ముతున్నారు. బీసీ ఐక్యతపై వీలు చిక్కినప్పుడల్లా దాడి చేస్తూ విభజించడానికే ప్రయత్ని స్తున్నారు. అయితే ఇపుడిపుడే అన్ని పార్టీలూ గొంతులు సవరించుకుని బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని అంటున్నాయి. దీనికి సమాంతరంగా బీసీల చైతన్యం పెరిగింది. బీసీ భావజాల ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్నాయి. బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నట్లుగా అన్నింటికీ రాజ్యాధికారమే అసలు 'కీ'. దాన్ని పొందాలంటే తొలుత బీసీ కులగణన జరగాలి. ఈ దిశలో కేంద్రం ఒక అడుగుముందుకు వేసింది. ఇందుకు సానుకూలంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నా...బీసీ కులగణన జరిపి చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు పొందేంత వరకు పదును తగ్గని బీసీ ఉద్యమాలను కొనసాగించవలసే ఉంటుంది. అప్పటిదాకా దేశానికి బీసీ జ్వరం పట్టవలసిందే. బీసీల జనాభా ఎంతో లెక్కప్రకారం తేల్చేదాకా విశ్రమించకుండా ఉండాలి. బీసీలు చట్టసభల్లో, విద్య, ఉద్యోగాల్లో తమ వాటా తాము పొందేంతవరకు నిరంతర చైతన్యంతో ముందుకు సాగాలి. బీసీలు, ఇందులో బాగా వెనుకబడిన ఎంబీ సీలు, సంచార, విముక్త జాతులందరికీ జనాభా దామాషా పద్ధతిలో సమ వాటా పొందినప్పుడే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధిస్తుంది. ఆ స్ఫూర్తితోనేబీసీల అవగాహన, ఉద్యమాలు ఎగిసి పడాలి. బీసీ విద్యావంతులు, ఉపాధ్యా యులు, ప్రొఫెసర్లు విస్తృతంగా బీసీలలో అవగాహన కల్పించే పనికి మరింత ముమ్మర కృషి చేయాలి. ప్రధానంగా బీసీ యువత ఈ బాధ్య తను భుజం మీద వేసుకోవాలి. నెత్తుటిచుక్క చిందించకుండా బీసీల సంపూర్ణ హక్కుల సాధన దిశగా బీసీ యువత కదలాలి. బీసీల సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించే ఉద్యమాలలో బీసీ యువత కీలక పాత్రధారి కావాలి. పలు పార్టీలుగా చీలి పోయిన బీసీలంతా ఒక్కతాటిపైకి వచ్చి నిలవాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీల కులగణన జరిపి, స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంటుల్లో వారి వాటా వారు పొందేంత వరకు విశ్రమించ కూడదు. బీసీ కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావుల ఐక్యత వర్ధిల్లేవిధంగా ఉద్యమాలు జరగాలి. 'బీసీలం ఇక ఎంతమాత్రం పాలితులం కాదు పాలకులమ'ని నిరూపించేదాకా విశ్రమించ కూడదు. 'చట్టసభల్లోసమ ప్రాధాన్యం' అన్న ఏకవాక్య నినాదమే ప్రతి బీసీ స్వప్నం, లక్ష్యం కావాలి.

## ఈసారి ముందే... అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు

న్యూఢిల్లీ : తీవ్రమైన వేసవి తాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) చల్లటి శుభవార్త అందించింది. దేశ వ్యవసాయానికి, ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ, అంచనాల కంటే ముందుగానే దేశంలోకి ప్రవేశించాయి. మంగళవారం నాటికి నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులతో పాటు దక్షిణ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. రుతుపవనాల ప్రభావంతో నికోబార్ దీవుల్లో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు నాలుగు రోజుల్లో ఇవి మరింతగా విస్తరించి, అండమాన్ నికోబార్ దీవుల మొత్తంతో పాటు దక్షిణ అరేబియా సముద్రం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు చేరుకుంటాయని, ఇందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఈ నెల 27వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ ఇదివరకే అంచనా వేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా జూన్ 1వ తేదీన కేరళలోకి ప్రవేశించే నైరుతి, ఈసారి సుమారు నాలుగు రోజుల ముందే రానుండటం గమనార్హం. ఇది సాకారమైతే, 2009 తర్వాత రుతుపవనాలు ఇంత ముందుగా రావడం ఇదే ప్రథమం అవుతుంది. 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. ఇక, ఈ ఏడాది దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని కూడా వాతావరణ శాఖ అంచనా వేస్తుండటం ఊరటనిచ్చే అంశం. భారతదేశంలో దాదాపు 52 శాతం సాగుభూమి వర్షాధారంగానే ఉంది. దేశ వ్యవసాయ ఉత్పత్తిలో 40 శాతం ఈ భూముల నుంచే వస్తుంది. ఈ నేపథ్యంలో, దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా, దేశంలోని జలాశయాలు నిండటానికి, తాగునీటి అవసరాలు తీర్చడానికి, విద్యుదుత్పత్తికి, తద్వారా దేశ జీడీపీ వృద్ధికి నైరుతి వర్షాలు అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి.

## మురళీ నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్న జగన్

మొదటి పేజీ తరువాయి



ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈరోజు ఉదయం బెంగళూరులోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో ఆయన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చేరుకున్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయిలను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మురళీ నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్నారు. వైసీపీ తరఫున వీర జవాన్ కుటుంబానికి రూ. 25లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన తిరుగు పయనమయ్యారు. కాగా, జగన్ నివాళులు అర్పిస్తున్న సమయంలో మురళీ నాయక్ తండ్రి స్పందిస్తూ... "మురళీ... నీ కోసం జగనన్న వచ్చాడు... లేచి సార్ కి సెల్యూట్ కొట్టరా" అంటూ అనడం అక్కడున్న అందరినీ కదిలించింది. ఇక, ఇప్పటికే వీర జవాన్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన వ్యక్తిగతంగా మురళీ నాయక్ కుటుంబానికి రూ. 25 లక్షలు ఇస్తానని ప్రకటించారు.

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

మొదటి పేజీ తరువాయి



ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్ఠం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మన ఖజానా పెరగాలి

మొదటి పేజీ తరువాయి



'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి, ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## చార్మినార్ దగ్గర సందడి చేసిన అందాల భామలు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మిస్ వరల్డ్ 2025' పోటీలలో భాగంగా మంగళవారం.. 190 దేశాలకు చెందిన అందాల భామలు చార్మినార్ దగ్గర సందడి చేశారు. ఇక్కడి (చార్మినార్) నుంచి వీరు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. రాత్రికి చౌమహల్లా ప్యాలెస్‌లో డిన్నర్ ఏర్పాటు చేశారు. అంతకంటే ముందు వీరు చుడీ బజార్‌లో ఎంపిక చేసిన కొన్ని షాపులలో గాజులు, ముత్యాలహారాలు, అలంకరణ వస్తువుల షాపింగ్ చేయనున్నారు. అంతే కాకుండా వీరికి మెహందీ పెట్టడానికి కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఏమిటీ హెరిటేజ్ వాక్?

హైదరాబాద్ నగరం, చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం, శిల్పకళా సంపదకు ప్రసిద్ధి చెందింది. నగరంలోని వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి, 'ఫోరమ్ ఫర్ ఏ బెటర్ హైదరాబాద్' సంస్థ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నగరంలోని చారిత్రక కట్టడాలను సందర్శించి, వాటి వెనుక ఉన్న చరిత్రను తెలుసుకునే అవకాశం లభిస్తుంది. హెరిటేజ్ వాక్‌లో భాగంగా, పాల్గొనేవారు సందర్శించే ప్రముఖ చారిత్రక కట్టడాలలో చార్మినార్, మక్కా మసీదు, చౌమహల్లా ప్యాలెస్, బద్షాహీ అషూర్‌ఖానా, ఖిల్వత్ ముబారక్, లాడ్ బజార్ వంటివి ఉన్నాయి. ఇవి హైదరాబాద్ నగర చరిత్రలో ముఖ్యమైన పాత్ర పోషించాయి.సందర్శకులకు స్థానిక గైడ్‌ల ద్వారా ప్రతి కట్టడానికి సంబంధించిన చరిత్ర, శిల్పకళా విశేషాలు వివరిస్తారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష









ఖమ్మం, **(నేటి శుభోదయ):** పాలిటెక్నిక్ కళాశాలల్లో చేరడానికి మంగళవారం జరిగిన పాలీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతం గా ముగిసినట్లు ఖమ్మం నగర కోఆర్డినేటర్, ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు. మొత్తం ఖమ్మం నగరంలో5 కేంద్రాల్లో 2804 మంది విద్యార్థులకు 2556 మంది హాజరు కాగా,248 మంది గైర్హాజరు అయ్యారని వెల్లడించారు. బాలురు 1395 మంది, బాలికలు1161 మంది హాజరయ్యారని తెలిపారు.

## ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు హఠాన్మరణం

### సంతాపం తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ




హైదరాబాద్,**(నేటి శుభోదయ):** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం చెందారు. సోమవారం ఉదయం లక్నోలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు. విక్రమ్ రావు తెలుగు వారు. చాలా కాలంగా ఢిల్లీ, లక్నోల్లో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్ గా పనిచేసిన ఆయన ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో స్థిరపడ్డారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఆయన దాదాపు నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పని చేసిన ఆయన దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. 1984 నుంచి ఆరు సార్లు ఐఎఫ్ డబ్ల్యూజే కు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడుగా కొనసాగుతున్న విక్రమ్ రావు సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై అనేక రచనలు చేశారు. నలభై ఏళ్లలో దాదాపు 200లకు పైగా పుస్తకాలు రాశారు. విక్రమ్ రావు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధంగా పని చేస్తుందని, విక్రమ్ రావుతో తమకు ఇరవై ఏండ్లకు పైగా అనుబంధం ఉందని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య తెలిపారు. విక్రమ్ రావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని వారు పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సోమవారం బెంగుళూర్ లోని ప్రెస్ క్లబ్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్, కార్యదర్శులు పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్రఅధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య తదితరులు విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## మోరంపూడి రవిబాబు కి జాతీయ సేవారత్నా అవార్డ్



విస్సన్నపేట:నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరంపూడి రవిబాబు జాతీయ సేవారత్నా అవార్డు అందుకున్నారు విజయవాడలో ప్రతి 5 సంవత్సరాలకీ ఒక సారి జాతీయ స్థాయిలో అందించే అరుదైన పురస్కారాల్లో ఈ ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రంగాలలో రాణించిన ప్రతిభలను ప్రాతిపదికగా తీసుకొని ప్రథమ స్థాయిలో గుర్తించి రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతిభా వంతులను సేవా తత్పురుషులకు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ అవార్డులు ప్రధానం చేయటం జరుగుతుంది.అందులో భాగంగా విజయవాడలోని కౌతా పూర్ణానంద కళావేదిక గాంధీ నగర్ నందు మాజీ అడిషనల్ డిజిపి డాక్టర్ ప్రభాకర్ చేతుల మీదుగ జాతీయ ప్రోగ్రామ్ డైరెక్టర్ మరియు ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ధనాసి ఉషారాణి,తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సిఈఓ యూవి రత్నం ఆధ్వర్యంలో తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన మోరంపూడి రవిబాబును దుశ్శాలువాలువ కప్పి పుష్పగుచ్ఛలతో సుగంధ మాలలు వేసి విశిష్ట అతిథులు మామ్ ట్రస్ట్ అధినేత మహంతి వాసు,ఓఎస్డి నుండి ఆంధ్రప్రదేశ్ అసంబ్లీ ప్రభుత్వ విప్ డాక్టర్ యం.ప్రభాకర్,రాజా వర్మ అవార్డ్ గ్రహీత డాక్టర్ బోండా జగన్ మోహనరావు సమక్షంలో సేవారత్నా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని జ్ఞాపికను అందించి ప్రశంసిస్తూ అత్యంత ప్రతిష్ఠాత్మిక కలిగిన సేవారత్నా అవార్డును ప్రధానం చేయటం జరిగింది,ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మోరంపూడి రవిబాబు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల్లో పని చేసే వారిని వారి ప్రతిభలను అలాగే ప్రజా క్షేత్రంలో సమాజహితం కోసం పని చేస్తున్న వారిని గుర్తించటం అనేది గొప్ప విషయం అని మాలాంటి వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలైనా %ఎఎ% రిలీఫ్ ఫండ్ గాని, మాతాత తండ్రులు చేసిన సేవా కార్యక్రమాలు దాన ధర్మాలను కూడా జ్ఞాపకం పెట్టుకొని మా కుటుంబం విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలకు భూమిని వితరణ ఇచ్చిన సందర్భాలను సైతం ఈ సంస్థ వారి రికార్డుల్లో లిఖించి భద్రపరచి ఆ మధుర స్మృతులను ప్రస్తావించటం ఆశ్చర్యానికి గురిచేసింది,కరోనా సమయంలో గాని ఇతర సందర్భాలలో నేను చేసిన సేవా కార్యక్రమాలు కూడా పొందుపరచి తిరిగి నాకే చూపించటం సంతోషాన్ని కలిగించింది అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు,సినీ రంగానికి చెందిన ప్రముఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి కృషితో 30ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మోక్షం

### మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో ప్రత్యేక భేటీ

### చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా మరోచోట దుకాణాల ఏర్పాటుకు హామీ



### కృతజ్ఞతలు తెలిపిన దుకాణదారులు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న సమస్యకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో చొరవ చూపి రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, అలాగే తమ జీవనోపాధి దెబ్బ తినకుండా ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకం లో భాగంగా

### తెలంగాణ మిర్చి ధర క్వింటా రూ 10374 ప్రకటించడం మోసపూరిత చర్య

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




ముదిగొండ , **(నేటి శుభోదయ):** తెలంగాణ మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకాన్ని వర్తింప చేసేందుకు ప్రకటించిన క్వింటాకు రూ 10374 మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, మంగళవారం ముదిగొండ రాఘవ పురం, వెంకటాపురం గ్రామాల్లో మాజీ సర్పంచ్ భట్టు పురుషోత్తం,కందుల భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన మరింత గా రైతులను నష్టపరిచే విధంగా ఉందని అన్నారు.ఏప్రియల్ 4 కిషన్ రెడ్డి లేఖ కు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ స్పందన నేల రోజుల తర్వాత వచ్చిన రైతులకు ఉపయోగం లేదని తెలంగాణ రాష్ట్రం లో ఖమ్మం కేంద్రంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, ప్రస్తుతం ప్రకటించిన ధర10374 కంటే తక్కువ ధర రైతులు కు వచ్చిన సమయంలో కూడా నేరుగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొదటి బ్యాలెన్స్ డబ్బు చెల్లించే విధంగా నిర్ణయం చేసింది అని ఇది మిర్చి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు, మిర్చిని పండించేందుకు అయిన ఖర్చు కంటే మార్కెట్ ధర తక్కువ ఉన్నప్పుడు ఈ పథకం లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నటం హాస్యాస్పదం అని అన్నారు, గత ఐదు సంవత్సరాలుగా మిర్చి ఎర్రనల్లి నల్ల నల్లి, వేరు కుళ్ళు డు వైరస్ తో దిగుబడి ఘన నీయం గా తగ్గి మిర్చి క్వింటాకు దిగుబడి ఖర్చు రూ 18వేల రూపాయలు నుంచి 20 వేల రూపాయలు ఉందని నిజం గా మిర్చి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలనే ఉద్దేశం ఉంటే కనీస మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మార్కెట్ జోక్య పథకం లో భాగంగా నిర్ణయం చేసి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ హార్తల్ లో కార్మికులు, రైతులు విజయవంతం చేయాలని కోరారు ,ఈ సదస్సులో రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, మెట్టల సతీష్, రైతు సంఘం ముదిగొండ అధ్యక్ష కార్యదర్శులు చింతల పెద్ద వెంకటేశ్వర్లు , బుర్ర ధర్మయ్య చిన్నబోయిన వెంకన్న, బుర్ర వెంకన్న,శెట్టిబోయిన వెంకటేశ్వర్లు, గొట్టుముక్కల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది

### దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలి

### ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం**(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు



నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం, సోషల్ 436, ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు, 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, తన చిన్నతనంలో కూడా 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను నేడు ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని, విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని, ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐవిపి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, పిల్లలకు మంచి కంటెంట్ అందాలని, అవసరమైన పరికరాలు, స్పీకర్లు సమకూర్చుకోవాలని, ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. భవిత సెంటర్ వద్ద అవసరమైన పరికరాలను అందుబాటులో పెడుతున్నామని, దివ్యాంగులకు అనుకూలంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశామని, రవాణా ఇబ్బందులు ఉన్న 20 భవిత సెంటర్ల వద్ద విద్యార్థుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. దివ్యాంగులు స్వతంత్రంగా సమాజంలో బ్రతికేలా వారిలో ధైర్యం నింపే విధంగా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలని అన్నారు. దివ్యాంగులు తమ శక్తిని తెలుసుకునేలా ప్రోత్సహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నిరుత్సాహపరిచేలా



ప్రవర్తించవద్దని అన్నారు. ప్రేమతో దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ వారికి శిక్షణ అందించే ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌళిక వస్తువుల కల్పన, ఇన్ ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి కుమార్, ఎంఐఎస్ రామకృష్ణ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి, ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు ఎరుకలి ముత్తమ్మ కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ముత్తమ్మ మరణ వార్తను తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5 వేలు, కేశంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు సాంభూతిని తెలిపారు. ముత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గుండ్రాతి రమణ గౌడ్, జూలపల్లి అనసూయమ్మ, రొయ్యల ఆంజనేయులు, ఎరుకలి పోచయ్య, ఎరుకలి గణేష్, ఎరుకలి జంగమ్మ, ఎరుకలి పాపమ్మ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ టి ఐ కమీషనర్ గా రాజేంద్రనగర్ నివాసి దేశపాల్ భూపాల్ నియామకం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశిషులు తీసుకున్న భూపాల్.



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే13(నేటి శుభోదయ): ప్రముఖ న్యాయవాది రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ నివాసి దేశాపాల్ భూపాల్ సోషల్ సర్వీస్ లో అపారమైన అనుభవం కల్గిన వారని ప్రస్తుతం న్యాయవాది పనిచేస్తున్న వారిని ఆర్ టి ఐ కమీషనర్ నియమిచ్చుటకు తన లేఖ ద్వారా సిపారసు చేయగా భూపాల్ కి ఈ అవకాశం కల్పిస్తూ ఆర్ టి ఐ కమీషనర్ నియమిచ్చినదుకు సీఎంకి భూపాల్ తో కలసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.ఈసందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.... అంకిత భావంతో న్యాయ్యవధిగా భూపాల్ దళితులపట్ల ఆపరమైన శ్రద్ధాతో న్యాయవృత్తిలో పనిచేస్తున్నారని అయన సేవలను గుర్తించి భూపాల్ కు ఆర్ టిఐ కమిషనరుగా భాద్యతలు అప్పగించినట్లు సిఎం అభిప్రాయపడ్డారు. ఆర్ టి ఐ కమిషనర్ గా ప్రజలకు నిశపక్షపాతంగా సేవలాందించాలని కోరారు.

## వినాయక నగర్ ప్రాంతంలో శ్మశాన వాటిక స్థలం కబ్జాను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే13(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ప్రాంతంలో శ్మశాన వాటిక స్థలం కబ్జా కు గురైందని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడం తో వడ్డెర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు బీజేపీ రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ టి.శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శ్మశాన వాటిక గ్రావెయార్డ్ లో సంబంధించిన పనుల పై జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ముఖ్యంగా ప్రహరీ గోడ కాంపౌండ్ వాల్, వెయిటింగ్ హాల్ బోర్, త్రాగునీరు, టాయిలెట్స్, మరుగు దొడ్లు, తదితరి అంశాలపై అధికారులతో కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటిక కు సంబంధించిన అభివృద్ధి పనుల మంజూరు కై పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంపంగి నరసింహ, సంపంగి బలరాజ్, శ్రీను, బోధస్ హరి కృష్ణ, బోధస్ శ్రీను, బోధస్ రాజు, వల్లేపూ ప్రసాద్, సురేష్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, దండుగుల ప్రసాద్, ఇంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎంసెట్ లో ర్యాంక్ సాధించిన గుర్రం అఖిలాకు సన్మానం

### విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలి

### మాజీ జెడ్పిటిసి బానోతు కొండ



రాథోడ్..**(నేటి శుభోదయ):** బోనకల్, మే 13 :- బోనకల్ మండల కేంద్రానికి చెందిన గుర్రం అఖిల కు ఎంసెట్ లో 20 వేలు ర్యాంక్ సాధించడంతో బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం అఖిల ఇంటికెళ్లి శాలువా కప్పి బహుమతిని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో పుట్టిన అఖిలాకు ఇంత మంచి ర్యాంకు రావడం నిజంగా గర్వకారణం అని చదువుకోవడానికి సరైన ఆర్థిక పరిస్థితి లేకున్నా కష్టపడి పట్టుదలతో ర్యాంకు సాధించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు కోసం ఏమైనా ఆర్థిక అవసరం ఉంటే సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కొండ తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివినప్పుడే తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే కాకుండా గ్రామంలో ఆ కుటుంబానికి గౌరవప్రదమైన గౌరవం దక్కుతుందని, విద్యార్థుల భవిష్యత్తు కూడా బంగారు బాట అవుతుందని ఆయన తెలిపారు. అఖిల ఉన్నత చదువులు చదివి చాలా గొప్ప స్థాయికి వచ్చి వారి తల్లిదండ్రులతో పాటు పుట్టిన గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని కొండ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతోటి రవి ప్రసాద్,లక్ష్మి ,అంతటిఆదినారాయణ,మాజీఎంపీటీసీమంద హైమావతి, తెల్లూరి రమేష్,అంతటి అంజయ్య,పవన్, మనోజ్ కుమార్, ఇరుగు పుల్లారావు , ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేత



ఏలూరు,(నేటి శుభోదయ): పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. దెందులూరు, చల్లచింతలపూడి కి చెందిన వేమన కొండలరావు, కుమారి దంపతుల కుమారుడు పరమేశ్వరరావు, చల్లచింతలపూడి కి చెందిన రాంబాబు, వెంకటేశ్వరమ్మ దంపతుల కుమార్తె వెంకటలక్ష్మికి వివాహం 11న ద్వారకాతిరుమలలోని రేపాక వారి సత్రంలో కన్నుల పండుగగా జరిగింది. నేడు వరుడి స్వగ్రామంలో జరిగిన రిసెప్షన్ కు ఆహ్వానితుల పిలుపు మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేశారు.

## మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా అవసరమైన శిక్షణ

**: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి**

**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం,(నేటి శుభోదయ): మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు మార్ట్ నిర్వహణపై అవసరమైన శిక్షణ ముందస్తుగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు పనులను పరిశీలించి మార్ట్ లో ఏర్పాటు చేయు ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత పూర్తిగా మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద





ఏర్పాటు చేస్తున్న షాపు ముందు వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో మార్కెట్ విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, తక్కువ సామాన్లు ఉన్నా కూడా నీట్ గా మెయింటైన్ చేయాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సి.బి.ఎస్.ఇ 12వ తరగతి పరీక్షాఫలితాల్లో

## 'హార్వెస్ట్' విద్యార్థుల విజయదుందుభి



ఖమ్మం,(నేటి శుభోదయ): 2024-25 విద్యా సంవత్సరానికిగారూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) వారు మంగళవారం ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధిక మార్కులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతి పరీక్షా ఫలితాలు మంగళవారం ప్రకటించగా తమ పాఠశాలలో 12 వ తరగతి చదువుతున్న ఎన్.రాఘవేంద్ర నవనీత్ 487/500 మార్కులు సాధించి అగ్రస్థానంలో చిలిచారన్నారు. రేపల్లి శ్రీష 484/500, బి. సాయిచరణ్ 482/500 మార్కులు, ఎం. నాగయశ్వంత్ 482/500 మార్కులు, బి.సిద్దార్థ్ 482/500 మార్కులు, ఎన్.సి. హెచ్. జస్వంత్ సాయి 478/500 మార్కులు, బి. సంజయ్ 477/500 మార్కులు, జి. రాణి ఉమా అలేఖ్య 475/500 మార్కులు, డి.శ్రీనివాస గౌతమ్ రెడ్డి 472/500 మార్కులు, కె. రోహిత 471/500 మార్కులు, టి.డి.వి.ఎస్.ఎస్.నైమాంజలి 470/500 మార్కులు, బి.భార్గవి 470/500 సాధించి విజయదుందుభి మ్రోగించారన్నారు. తమ పాఠశాలనుండి 12వ తరగతి పరీక్షకు 185 మంది హాజరవగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. 480 మార్కులకు పైగా సాధించిన వారు 5 మంది, 470 మార్కులకు పైగా 12 మంది, 450కి పైగా 18 మంది సాధించారన్నారు. ఇంగ్లీషులో 45 మంది ఎ1 సాధించగా, గణితంలో 25 మంది ఎ1లు, భౌతిక శాస్త్రంలో 25 మంది ఎ1, రసాయన శాస్త్రంలో 23 మంది, ఎ1, బయాలజీలో 11 మంది ఎ1, పొలిటికల్ సైన్స్లో 6 గురు ఎ1, ఎకనామిక్స్లో ఒక్కరు ఎ1, బిజినెస్ స్టడీస్లో ఇద్దరు, కంప్యూటర్ సైన్స్లో 9 మంది, అగ్రికల్చర్లో 7 మంది, అకౌంటెన్సీలో ఇద్దరు సబ్జెక్ట్ వారీగా ఎ1లు సాధించారన్నారు. మంగళవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

## మాతృమూర్తి వెంకటనర్సమ్మకు

## ఘన నివాళి అర్పించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



వరంగల్, ఖమ్మం, (నేటి శుభోదయ): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు తన కుటుంబ సభ్యులతో మంగళవారం కలిసి ఘనంగా నివాళి అర్పించారు. వెంకటనర్సమ్మ 11వ వర్ధంతి (తద్దినం) సందర్భంగా స్వగ్రామం ఇనుగుర్తిలో ఆమె కుమారులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి పిండ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు తమ తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం నెలకొల్పిన స్మృతివనాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహాలకు పూలుజల్లి, కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళి అర్పించారు,గత స్మృతులను



నెమరు వేసుకున్నారు. స్మృతివనాన్ని వద్దిరాజు కమలమ్మ,వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ - ఇందిర,వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,వద్దిరాజు మోహన్ - వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు(పోలీస్) -పద్మ,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి),శీలం సత్యనారాయణ -లక్ష్మీ, సంగిశెట్టి సోమయ్య, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్,ఆకుల గాంధీ,ఆకుతోట ఆదినారాయణ,వనం నాగయ్య తదితరులు సందర్శించి నారాయణ-వెంకటనర్సమ్మ విగ్రహాలకు పూలుజల్లి నివాళులర్పించారు. తమ తల్లి తద్దినం (వర్ధంతి) సందర్భంగా వద్దిరాజు సోదరులు పలువురు బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు,కొంత నగదు అందజేసి గౌరవించారు,సుమారు 1,000మంది పేదలకు అన్నదానం చేశారు.

# ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి**

**ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి**

**ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం,(నేటి శుభోదయ): ఇందిరా మహిళా డెయిరీ క్రింద జూలై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత



అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు. పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపిఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బౌద్ధ క్షేత్రాల్ని సరికొత్తగా తీర్చిదిద్దేందుకు కేంద్రం ప్రణాళికలు

**ఏపీలో రెండు బుద్ధిస్ట్ సర్క్యూట్ ల ఏర్పాటుకు కేంద్రం అనుకూలం**

**ఘంటసాల బుద్ధ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**బుద్ధుని విధానాలు అనుసరణీయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**బుద్ధ జయంతిని కూటమి ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఘనంగా బౌద్ధ జయంతి వేడుకలు**



మచిలీపట్నం, మే 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్ లో బౌద్ధ క్షేత్రాల్ని సరికొత్తగా తీర్చిదిద్దేందుకు కేంద్రం ప్రణాళికలు రచిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం రాత్రి కృష్ణా జిల్లా



ఘంటసాలలో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జరిగిన బౌద్ధ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఘంటసాల గ్రామంలోని బౌద్ధస్తూపం ప్రాంగణంలో బౌద్ధ సాహితీ - చారిత్రక సదస్సులు మొదలుకొని వివిధ కార్యక్రమాలతో పాటు శయన బుద్ధ ప్రాజెక్టు ఆవరణలో భారీ సాంస్కృతిక ర్యాలీ, బౌద్ధ స్థూపం వద్ద సభ జరిగిన సభల్లో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమకాలీన సమాజానికి మంచి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుద్ధుని జీవిత గొప్పతనాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. వేల సంవత్సరాల తర్వాత కూడా బుద్ధుడు బోధించిన శాంతి, సహనం, అహింస, శాంతియుత సహజీవనం వంటి అంశాలు నేటికీ దిక్సూచిగా నిలవడం అసాధారణమైన విషయం అన్నారు. బుద్ధుడి జీవితం ఓ పాఠం అన్నారు. ఆయన జీవితమే సందేశం అన్నారు. ప్రాచీన బౌద్ధ క్షేత్రంగా పరిఢవిల్లిన ఘంటసాలలో బుద్ధ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ దేశంలో బౌద్ధ సర్క్యూట్ ల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో విశాఖ మొదలుకొని అమరావతి వరకు బౌద్ధారామాలు, బుద్ధుడి ఆనవాళ్లు కలిగిన ప్రాంతాలను కలిపి బుద్ధిస్ట్ సర్క్యూట్ గా చేసేందుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇప్పటికే ఈ విషయమై న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కలిశానని ఈ క్రమంలో బుద్ధుని ఆనవాళ్లు కలిగిన దక్షిణ భారతదేశంలో ప్రత్యేకించి ఏపీకి రెండు బుద్ధిస్ట్ సర్క్యూట్ లు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు మంత్రి



దుర్గేష్ వివరించారు. ఈ నేపథ్యంలో బౌద్ధం ప్రచారంలోకి వచ్చిన విశాఖపట్నంలోని తొట్ల కొండ, బావి కొండ ప్రాంతాలను, బుద్ధుని సందేశాన్ని ముందుకు తీసుకెళ్లిన అమరావతి సమీపంలోని ఘంటసాల, భట్టిప్రోలు లు ప్రాంతాలను సర్క్యూట్ లు అభివృద్ధి చేసే ప్రతిపాదనకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. ఇప్పటికే సంబంధింత సర్క్యూట్ లపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి మేరకు ఘంటసాల సమీపంలోని పలు పర్యాటక ప్రాంతాలను కలిపి విస్తృతమైన సర్క్యూట్ ను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ



రూపొందిస్తామన్నారు. సత్యాన్వేషణ కోసం సంచరించి బోధి వృక్షం క్రింద మహా ధ్యానం చేసి జ్ఞానం పొందిన మహా వ్యక్తి గౌతమ బుద్ధుని జన్మ జ్ఞాపకార్థం నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లిన ఘంటసాలలో బుద్ధ పౌర్ణమి కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కార్యక్రమంగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబునాయుడు, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. క్రీ.పూ రెండు మూడు శతాబ్దాల స్థూపం దగ్గర కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశానికి చెందిన మనమంతా శాంతికి అనుకూలమన్నారు. శాంతి వచనాలు అమలు చేసే దృక్పథం ఉన్న జాతి భారత జాతి అని తెలిపారు. ప్రత్యర్థులకు ఏ రకమైన సమాధానం చెప్పాలో ఇప్పటికే నిరూపించామని, అవసరమైతే మళ్లీ



చెబుతామనిపరోక్షంగా పాకిస్థాన్ అంశాన్ని ఉదహరించారు. బుద్ధుని జీవిత ప్రస్థానంతో పాటుగా బుద్ధుని అహింస విధానాన్ని అవలంభించి దేశంలో, ఇతర దేశాల్లో బుద్ధుని విధానాలు, చరిత్రను ప్రస్ఫుటంగా ప్రపంచానికి నేటికీ అందుబాటులోకి ఉందంటే అందుకు కారణమైన అశోక చక్రవర్తి త్యాగాన్ని గుర్తుచేశారు.ఆయన సందేశాన్ని ఆచరించే విధంగా చేసినందుకు స్మరించుకున్నారు. ఎంతో మందిబౌద్ధ మతాన్ని స్వీకరించి ధర్మాన్ని పాటిస్తున్నారన్నారని తెలిపారు.రాష్ట్రంలో కళా సాంస్కృతిక వైభవానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ శ్రమిస్తున్నారని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. బుద్ధ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ మాజీ సభ్యులు రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ,విజయవాడ లయోల కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మువ్వా శ్రీనివాసరెడ్డి, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి, అధికారులు, కూటమి నాయకులు, బౌద్ధ బిక్షువులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు పగ్గాలిస్తే తప్పకుండా స్వాగతిస్తా

### హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, (నేటి శుభోదయ): బీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలపై ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని స్పష్టం చేశారు. కేటీఆర్ కు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే తప్పకుండా స్వాగతిస్తాను అని కుండబద్దలు కొట్టారు. కేసీఆర్ తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని తాను గౌరవిస్తాను, ఆయన ఆదేశాలను పాటిస్తానని అన్నారు. రాముడికి హనుమంతుడిలాగా కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను నేను. కేసీఆర్ మాటే హరీష్ బాట ఎట్టి పరిస్థితుల్లో గీత దాటేది లేదని అని వెల్లడించారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని అన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయామని గ్రహించిన ప్రజలంతా కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు అందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 13,(నేటి శుభోదయ): ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలం అని శెట్టిపల్లి మరియు పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారుల తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 10 లోపు ఐ.ఐ.హెచ్.టి. లో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలి

**చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి**

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఒరిస్సా రాష్ట్రం బర్గర్ నందుగల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి.) లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు జూన్ 10 లోపు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకులు యం. విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి ఈ డిప్లొమా కోర్సులో తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 2025 జూలై 16 నాటికి బీసీ, జనరల్ కేటగిరి వారు 15 నుంచి 23 సంవత్సరాల వరకు, ఎస్సీ, ఎస్టీ క్యాటగిరి వారు 25 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను www.iihtbargarh.org.in పోర్టల్ నందు పొంది నెల్లూరు వెంకటగిరి లోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో జూన్ 10 లోగా సర్టిఫికెట్ లను జతచేసి నేరుగా దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే రాము పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెబుతున్నా

**కృష్ణాజిల్లా వై ఎస్ ఆర్ సి పి మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం అబూ**



గుడివాడ, మే 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాజకీయాలకే కొత్త అర్థం చెప్పేలా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా సేవ చేస్తున్నారని, దురదృష్టవశాత్తు గతంలో రాముపై చేసిన వ్యాఖ్యలకు తాను క్షమాపణ చెబుతున్నానని వైఎస్ఆర్సిపి మైనార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం అబూ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాము చేసిన సేవలను కొనియాడుతూ అబూ సోషల్ మీడియా ద్వారా వీడియో పోస్ట్ చేశారు. రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు వీడియోలో అబూ చెప్పారు. నేను నమ్మిన కొడాలి నాని ఎవరికీ కనబడకుండా ఎక్కడో ఉన్నారని, వైసీపీ పార్టీలో కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండడంతోనే రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు వీడియోలో అబూ చెప్పారు. ఎన్నికల అనంతరం ఓడిన, గెలిచిన ప్రజలకు కనబడకుండా తిరిగే నాయకులు ఉంటారు, కొందరు నాయకులు అయితే ఓడిపోతే పారిపోతారని, కానీ వెనిగండ్ల రాము మనసుపెట్టి గుడివాడ ప్రజల కోసం పేదల కోసం చేస్తున్న సేవా ఎంతో గొప్పదని అబూ అన్నారు. ఇంత మంచి వ్యక్తి అయిన రాముపై గతంలో నేను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని, ఆయనకు, కుటుంబ సభ్యులకు, టిడిపి నాయకులకు క్షమాపణ చెబుతున్నానన్నారు.

# 30 రోజులలోగా ఆధారాలతో సంప్రదించాలి

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్ రెడ్డి**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** చిత్రంలో చూపిస్తున్న పాప కావాలి అనుకుంటే తల్లితండ్రులు సంబంధిత ఆధారాలతో 30 రోజులలోగా సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచురించబడిన ఫోటోలోని 8 నెలల పాప జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం శిశు గృహ కేంద్రంలో ఉందని, పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులు సరైన సాక్ష్యాధారాలతో వార్త ప్రచురించిన 30 రోజులలోగా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు. పాప తల్లితండ్రులు 30 రోజుల లోపు సంప్రదించని పక్షంలో పాపని అనాధగా ప్రకటించి, ప్రభుత్వంచే నిర్దేశించిన నియమ,నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగుతుందని, దత్తతకు ఆసక్తి గలవారు https://cara.wcd.gov.inలో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యాడికి మండలంలో పర్యటించిన జెసి ప్రభాకర్ రెడ్డి



యాడికి మే 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలం చందనలో రాయలచెరువు నుండి చందన వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన చందన, రాయల చెరువు రోడ్డును టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ల సమస్య ఉందని తెలియజేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశారు. అనంతరం లక్షుమ్ పల్లి లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చందన సర్పంచ్ రామాంజనేయులు, గంగిరెడ్డి రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, నాగ ముని రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పరిమి చరణ్,మెకానిక్ బాబు, పరిమి శ్రీహరి, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి, నాయకులు నాయకులు పాల్గొన్నారు.....

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అనుమతులేని పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్లు చెయ్యకండి

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్.**



చేవేళ్ల నియోజకవర్గం మే 13 (నేటి శుభోదయ): సీబీఎస్ఈ లేని పాఠశాలల్లో కూడా విద్యార్థులను అడ్మిషన్ చేయకండి. తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లలని అడ్మిషన్ చేయించేటప్పుడు తెలిసిన వారిని సంప్రదించండి. చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ కి ప్రభుత్వం ఏ పాఠశాల కి అనుమతి ఇవ్వలేదని పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్ చేయకండి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల, షాద్ నగర్, రాజేంద్రనగర్ , వికారాబాద్, పరిగి, తాండూర్, నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యా సంస్థలు లేవు విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించి మీ పిల్లలను ఆ పాఠశాలల్లో అడ్మిషన్ చేయాలా వద్దా అనేది నిర్ణయించుకోవాలని. చేవెళ్ల లో సీబీఎస్ఈ సిలబస్ ఏ పాఠశాలలో అనుమతి లేదు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలని అడ్మిషన్ చేసే ముందు ఆలోచించండి మోసపోవదని పుస్తకాలు, బ్యాగులు, యూనిఫార్మ్, షూస్, గైడ్స్, అసైన్మెంట్, రకరకాల ఫీజుల పేరుతో విద్యారంగంలో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నా, విద్యారంగాన్ని వ్యాపార కేంద్రంగా మార్చిన శ్రీ చైతన్య, నారాయణ , పాఠశాలల్లో మీ విద్యార్థులను అడ్మిషన్ చేయకండి తర్వాత బాధపడకండి. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని చాలావరకు ప్రైవేట్, మరియు సీబీఎస్ఈ సిలబస్ లేని పాఠశాలల పైన చర్యలు తీసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం ఉంది. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టేందుకు విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల్లో అడ్మిషన్ చేయకండి. వారు కోరారు

# దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు పెట్టండి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం (ప్రతినిధి.మే13(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 380 చెక్కులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలో అర్థం





కాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు "ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఆ హామీలను పూర్తిగా విస్మరించి ప్రజల విశ్వాసాన్ని ద్రోహించింది. ఇప్పటికీ ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేని విధంగా లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణను వాయిదా వేస్తున్నారు. దమ్ముంటే వెంటనే ఎన్నికలు పెట్టండి. ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు," అని తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## ప్రజాసంక్షేమమే మా లక్ష్యం

"మేము అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా అందించాం. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేశాం. ఇప్పటికీ ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత," అని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తాసిల్దార్ ఇందిరా దేవి, జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు మాజీ కౌన్సిలర్లు మాజీ కో ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి....

**ఉద్యమకారులు దేశముల్ల ఆంజనేయులు,గడ్డం వెంకటరెడ్డి**



చేవేళ్ల నియోజకవర్గం మే 13(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేని ఉద్యమానికి ఉద్యమకారులు వెన్నుముక లాంటి వాళ్లు అన్ని మంగళవారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అజిత్ నగర్ చౌరస్తాలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు దేశమెల్ల ఆంజనేయులు, గడ్డం వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక సమయంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ఉద్యమకారులను మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్ని ఉద్యమకారుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మర్చిపోకండి. అనేక కష్టనష్టాలకోర్చి తెలంగాణ ఉద్యమం చేసి సర్వస్వం కోల్పోయి దీనస్థితిలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా బాధాకరం ఇచ్చిన హామీలకు కట్టుబడి తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి డిమాండు చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యాలటి మహిపాల్, కర్రే సునీల్ కుమార్, ఆకుల నవీన్ కుమార్ డప్పు చంద్రయ్య, దర్గా మహేందర్ ఇటికాల నరసింహులు చిన్న మసి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**సిందోల్ గ్రామ మాజీ రైతు సంఘం అధ్యక్షుడు జంగం నాగయ్య స్వామిలి**



## లింగంపల్లి, గజ్వాడ క్లస్టర్ రైతుల గోశా!

మెదక్ జిల్లా: మే 13, (నేటి శుభోదయ ప్రతినిది శ్రీనాథ్ చారి): రేగోడ్ మండలం పరిది లోని టీ. లింగంపల్లి, గజ్వాడ క్లస్టర్ పరిదిలోని రైతులు పండించిన జొన్న లు ఎక్కడ అమ్ముకోవాలో తెలియక గోస పడుతునారు,అన్ని సిందోల్ గ్రామ మాజీ రైతు అధ్యక్షులు జంగం నాగయ్య స్వామి. ఆవేదన వ్యక్తం చేశారు, వారు మాట్లాడుతు రైతులు రేగోడ్లో ఏర్పాటు చేసినా కేంద్రం వద్దకు పోయి అడగగా, మీవి ఇక్కడ కొన్నాడం లేదు అన్ని చెప్పడం తో ఎక్కడ అమూకోవాలో తెలియక, మళ్ళీ దాలరులకు తక్కువ ధరకు ఇవ్వవాలిసి వస్తుంది. అన్ని రైతులు ఆవేదన పడుతున్నారు. గత ప్రభుత్వంలో టీ. లింగంపల్లి వద్ద కేంద్రం పెట్టి అక్కడి రైతుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగినది, అదేవిదంగా ఈ సంవత్సరాం కూడ లింగంపల్లిలో తక్షణమే కేంద్రం ఏర్పాటు చేసి తూకం వేయాలి, అన్ని లేని యడల రైతుల తో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం అన్ని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సమయంలో, రైతులు పండించిన్న వరి ధాన్యంకు 500/-బోనస్ ఇచ్చి మరి కొంటాం అన్ని మాట తప్పడం , రైతు భరోసా 15వేలు ఇస్తామని ఇవ్వకపోవడం, రైతు రుణమాఫీ 2లక్షలా వరుకు చేస్తాం అన్ని చేయక పోవడం,అదే విదంగా రైతు బీమా, పైసలు5లక్షలు రైతుచనిపోయి 2,3నెలలు ఐనా నామిని ఖాతాలో జమకావడం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తుంది. కనీసం రైతు పండించిన ధాన్యం ఐనా సకాలంలో కొనాలి అన్ని. అదే విదంగా ఇంకా పూర్తి కానీ రైతుల రుణమాఫీ చెయ్యాలి. మాపి కానీ రైతులు వారు పండించిన ధాన్యం ప్రభుత్వం కేంద్రలో అమూకోవడానికి బాయ పడుతున్నారు, ఎక్కడ బ్యాంకు వారు ధాన్యం పైసలు లోన్ కింద జామ చేస్తారు అన్ని. ఋణ మాపి కాకా పోవడం వలనా మళ్ళీ దళారులకు అమ్ముకొని, నష్టం పోతున్నారు. ఇంకా రైతు భరోసా పైసలు పడని రైతుల ఖాతాలో జమచెయ్యాలి. మళ్ళీ ఖరీఫ్ మొదలు కావడానికి కేవలం ఇంకా 20రోజుల సమయం ఉన్నందున, రైతు భరోసా నిధులు విడుదల చెయ్యాలి అన్ని, ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



దమ్ముపేట ప్రతినిధి**(నేటి శుభోదయ):** దమ్ముపేట మండల పరిధిలో గలమందలపల్లిగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల అశ్వరావుపేటలో శాస్త్రవేత్తలు డా.జంబమ్మ మరియు డా. శిరీష లు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రవికుమార్ మాట్లాడుతూ రైతు సోదరులందరూ వానాకాలం పంట సాగుకు సమయత్తమ్ కావాలని వేసవిలో పచ్చిరొట్ట పైర్లు జీలుగు పిల్లి పెసర జనుములు పండించిన తర్వాత నేలలో కలియ దున్నడం వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని ప్రతి ఒక్క రైతు తమ పొలంలో ఫార్మ్ పౌండ్ తయారుచేసుకుని నీటి సంరక్షణ చేయాలని కోరారు అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులందరూ నేరుగా వరి చల్లే పద్ధతులు పాటించి నీటి అదా చేసుకోవాలని వ్యవసాయ కూలీలు కొరతను దృష్టిలో పెట్టుకొని రైతులు పంట సాగులో మార్పులు చేసుకోవాలని కాలనీకి తగ్గట్టు ప్రస్తుతం నెలకొన్న నీటి కొరత నేల కాలుష్యం కూలీల కొరతను అధిగమించే పంట సాగు పద్ధతులను రైతులు పాటించాలని అన్నారు మరియు దమ్ముపేట ఉద్యానవన అధికారి సందీప్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందజేస్తున్న సబ్సిడీ స్కీమ్స్ గురించి తెలియజేశారు రైతులకు ముఖ్యంగా సూక్ష్మ నీటిపారుదలకు డ్రిప్ ఇరిగేషన్ టిష్యూ కల్చర్ బనానా ఆర్గానిక్ ఫార్మింగ్ కంపోస్ట్ యూనిట్ మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు దమ్ముపేట పశు వైద్య శాఖ తేజారాణి మాట్లాడుతూ పాడి పోషించే రైతులు వేసవిలో పశుపోషణ పశు సంపద రక్షణ గురించి తెలియజేశారు కళాశాల అధ్యాపకులు పావని మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లోనే కీటకాలకు సమగ్ర రక్షణ గురించి వివరించారు అనంతరం దమ్ముపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా ఈ కార్యక్రమంలో వివరించినటువంటి ముఖ్యమైన విషయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు అనంతరం కళాశాల అధ్యాపకులు స్థానిక గ్రామస్తులకు రైతులకు పంచాయతీ సెక్రెటరీ రైతు సంఘాలకు మహిళ గ్రూప్ వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మందలపల్లి లోని ఆయిల్ ఫామ్ రైతులు మరియు ఇతర వ్యవసాయ పంటలు వరి మొక్కజొన్న సాగు చేసే రైతులు, కళాశాల బోధన సిబ్బంది మరియు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు.




రెడ్డిగూడెం, మే 13: **(నేటి శుభోదయ):** బాపట్ల జిల్లా చీరాల స్థానిక రోటరీ క్లబ్ లో కృతి ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవ వేడుకలు ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ అశ్విని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో సామాజిక, స్వచ్ఛంద రంగాల్లో సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం పేరు మీద జాతీయ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు గత పది సంవత్సరాలుగా జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి 2022లో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులు గా గ్రామీణ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సమాజ సేవకు అంకితమై ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనతి కాలంలోనే అంతర్జాతీయ గుర్తింపు పొందింది. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ సేవ సంస్థ సంస్థ ద్వారా నవభారత్ నిర్మాణం కోసం చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ మల్లాది ప్రసాదరావు కు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం (సేవరంగం) కృతి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ అశ్విని మరియు బాపట్ల జిల్లా తెదేపా నాయకులు మద్దలూరి అమర్నాథ్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కార అవార్డు అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, జర్నలిస్టుగా, అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులుగా నేను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం అందించిన కృతి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ అశ్విని కి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కృతి ఫౌండేషన్ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తికి తోడ్పడాలని ఆయన కోరారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కార్ అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావును జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చీరాల టౌన్ సీఐ సూరేపల్లి సుబ్బారావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, తాసిల్దార్ జే ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పశువుల దాన పంపిణీ




యాడికి మే 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, వ్యవసాయ అధికారులు, రైతులకు పశువుల దాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి కబీర్ భాష మాట్లాడుతూ 50% శాతం రాయితీపై రైతులకు పశువుల దాన అందజేస్తున్నామని తెలిపారు. యాడికి మార్కెట్ వీధిలో గల రైతు సేవ కేంద్రంలో పశువుల దాన అందుబాటులో ఉన్నదని దరఖాస్తు చేసుకున్న రైతులందరూ తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఐ టీడీప అధ్యక్షులు నరసింహ చౌదరి, వెటర్నరీ డాక్టర్ విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, నీలకంఠారెడ్డి నాయకులు పాల్గొన్నారు...



# రైతులకు సాగు ఖర్చులను అందించే అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల

**వనమా రవికుమార్ (వ్యవసాయ అధికారి, వరికుంటపాడు)**




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): రైతులకు ఎంతో ప్రయోజనకరమైన అన్నదాత సుఖీభవ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను మార్గదర్శకాలను విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో రవికుమార్ తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 14000 రూపాయలు మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా 6000 రూపాయలు చొప్పున ఒక సంవత్సరానికి 20000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు రైతుల బ్యాంకు ఖాతాలో దఫ దఫాలుగా జమ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పథకం యొక్క మార్గదర్శకాలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగస్తులు, పదివేలు పైన పెన్షన్ తీసుకునే రిటైర్ అయిన ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లించే వ్యక్తులు అనర్హులుగా పరిగణించబడతారు. ఈ పథకం యొక్క లబ్ధిదారులను గుర్తించుటకు గ్రామంలో వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు వివరాలను అన్నదాత సుఖీభవ వెబ్సైట్ నందు అందుబాటులో ఉంచి ఆయా గ్రామ రైతు సేవ సిబ్బంది లాగిన్ లో అర్హులైన రైతులను గుర్తించి మండల వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల లాగిన్ కు ఈనెల 20 తేదీలోపు పంపటం జరుగుతుంది అని తెలియజేశారు. చివరగా ఆర్టిజిఎస్ పోర్టల్ నందు డేటా వెరిఫై చేసిన అనంతరం జాబితాలోని రైతులు ఈ -కేవైసీ పూర్తి చేసుకున్నట్లయితే అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారని తెలిపారు.కాబట్టి మండలంలోని రైతులు తమ రైతు సేవ కేంద్ర సిబ్బందిని ఈనెల 20వ తేదీ లోపు సంప్రదించివారియొక్కఆధార్‌నెంబర్‌మరియుల్యాండ్‌సీడింగ్‌వివరాలను ధ్రువీకరించుకోవాలని తెలియజేశారు.

# ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

- ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ ,
- ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం డి సునీత తో మంత్రి భేటీ
- అడవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక
- అటవీ సంపదను కాపాడుకోవాలని ఆదేశం
- ఉమ్మడి జిల్లాలో 3 పార్కుల అభివృద్ధికి చర్యలు
- అటవీ శాఖ పెండింగ్ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- ఎల్ డబ్ల్యు ఈ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- తక్షణమే రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి
- పోడు భూములలో వెదురు సాగుకు ప్రాధాన్యం
- గిరిజనులకు ఆదాయ వనరులు పెంపు దిశగా అడుగులు

హైదరాబాద్, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్) ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనదైన శైలిలో ప్రత్యేక దృష్టి సారించారు.



రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి రూపురేఖలను మారుచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి






కొత్తగూడెం జిల్లాలో అటవీ సంరక్షణ అభివృద్ధి గిరిజన హరిజన వర్గాల ఆదాయ వనరుల పెంపు దిశగా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే తీవ్రవాద ప్రభావితం ప్రాంతాల నిధుల(ఎల్ డబ్ల్యు నిధులు) నుంచి కోట్లాది రూపాయలతో రహదారుల అభివృద్ధి విస్తరణకు కృషి చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఇప్పటికే అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో పలుమార్లు భేటీ రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఎల్ డబ్ల్యు ఈ పేజ్ 1,2,3,లలో కోట్లాది రూపాయల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారు. మిగిలిన పనులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఇప్పటికే లేఖ రాశారు. ఇదే అంశంపై మంగళవారం ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం డి సునీత తో భేటీ అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అటవీశాఖ పెండింగ్ సమస్యలపై సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం డి సునీత తో భేటీ అయ్యారు. ఫారెస్ట్ కు సంబంధించి ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చూడాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వన సంపదను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేలా




ఆదేశాలు జారీ చేయాలని సూచించారు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అడవుల సంరక్షణకు చర్యలు చేపట్టి అడవుల సంరక్షణకు నడుం బిగించాలన్నారు. అడవుల సంరక్షణతోనే మానవజాతి మనవడ సాధ్యమవుతుందని వెల్లడించారు. గత 30 40 ఏళ్ల క్రితం అడవుల సంరక్షణ అభివృద్ధికి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశేష కృషి చేసిందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాధాన్యత లేకుండా పోయిందని నూతనంగా వచ్చిన ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ, ఎం డి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం డి గా పూర్వవైభవం తీసుకు వచ్చేలా కృషి చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్ రహదారులకు తక్షణమే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. అలాగే పార్కుల అభివృద్ధి తదితర




అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## ఎల్ డబ్ల్యు ఈ నూతన రహదారులు

మంత్రి తుమ్మల ప్రత్యేకత తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులు కింద పలు రహదారుల అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఆరు రహదారులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం డి ను కోరారు. వాటిలో కొత్తగూడెం జిల్లా పరిధిలో జూలూరుపాడు మండలంలో




పడమటి నర్సాపురం నుంచి అన్నారుపాడు, చుంచుపల్లి మండలంలో పాత అంజనాపురం నుంచి బేతంపూడి వరకు, జూలూరుపాడు సుజాతనగర్ మండలాల్లో కొమ్ముగూడెం నుంచి రాఘవపురం వరకు, లక్ష్మీదేవి పల్లి మండలంలో హేమచంద్రపురం నుంచి జూబ్లీ పురం గుట్ట, టేకులపల్లి మండలంలో వెంకటా తండా నుంచి కుంట్ల రోడ్డు వరకు, దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి మెయిన్ రోడ్డు నుంచి ఆంధ్రప్రదేశ్ బోర్డర్ వరకు రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని కోరారు.

## పార్కుల అభివృద్ధికి కీలక ఆదేశాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టూరిజం అభివృద్ధి ఆధునికాంగులతో నూతన పార్కుల నిర్మాణానికి మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మంలోని వెలుగుమట్ల పార్క్, సత్తుపల్లి, తల్లాడ మండలం లో కనిగిరి హిల్స్ ఎకో టూరిజం, కొత్తగూడెంలో ఎకో పార్కు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించారు. పర్యాటకులను ఆకర్షించేలా ఆధునిక హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో పార్కుల నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. పార్కులను అభివృద్ధి చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. దక్షిణ




అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి జిల్లాకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తుంటారని పార్కుల అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మరింతగా మారుతాయన్నారు. అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## ఆదాయ వనరులకు సైతం పెంపొందించాలి

ఏజెన్సీ ప్రాంతంలో హరిజన గిరిజనులకు ఆదాయ మార్గాల పెంపు దిశగా ప్రధాన అటవీ సంచాలకులు సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో అడవుల సంరక్షణకు నడుం బిగించి, గిరిజనుల ఆదాయం పెంపొందించే మార్గాలను అన్వేషించాలన్నారు. పర్యాటక అభివృద్ధితో గిరిజనుల అభివృద్ధి చెందే అవకాశము ఉందన్నారు. పోడు భూములలో వెదురు సాగు కు శ్రీకారం చుట్టాలన్నారు.తద్వారా గిరిజనులకు ఆదాయ వనరులు పెంపొందుతాయన్నారు. వన సంరక్షణతో ప్రకృతి ఫరీడవిల్లుతుందన్నారు. గిరిజన జీవితాల్లో వెలుగులు వస్తాయని మంత్రి ఆకాంక్షించారు.

---

## సి.బి.ఎస్.ఇ. పదవ తరగతి పబ్లిక్ ఫలితాల్లో 'హార్వెస్ట్' దే అగ్రస్థానం



ఖమ్మం, **(నేటి శుభోదయ):** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ బోర్డు) వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థినీ విద్యార్థులు తిరుగులేని విజయాలు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-25 విద్యాసంవత్సరానికి గాను సి.బి.ఎస్.ఇ బోర్డు వారు నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో తమ పాఠశాల నుండి 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవగా, మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థి కె. రిషిత్ 492/500 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎస్.తేజస్వీ 489/500, బి. హిమవర్షిని 487/500, ఎం. ధన్విత 485/500, బి.చందన, 483/500, ,483/500, 481/500, 480/500, 2.5 480/500 సాధించడం హర్షనీయమన్నారు. తమ విద్యార్థులు తెలుగులో ఎ1 గ్రేడ్ 59 మంది, హిందిలో ఎ1 గ్రేడు 11 మంది, ఇంగ్లీషులో ఎ1 గ్రేడు 100 మంది, గణితంలో ఎ1 గ్రేడ్ 96 మంది, సైన్స్లో ఎ1 గ్రేడ్ 73 మంది, సోషల్లో ఎ1 గ్రేడ్ 31 మంది సాధించడం గర్వకారణమన్నారు. తమ విద్యార్థులు 470 మార్కులకు పైగా 26 మంది, 450 మార్కులకు పైగా 76 మంది సాధించడం జరిగిందన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం,**(నేటి శుభోదయ):** పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)ద్వారా ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన పాపిట్ల సైదమ్మకు చెక్కు మంజూరు కాగా గట్టయ్య సెంటర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లబ్ధిదారుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంపీ సిఫారసుతో ఇప్పటి వరకు వెయ్యి మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసాను ఇస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బడిబాట విద్యార్థులకు వరం



ఏన్కూరు ,**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది .దీనిలో భాగంగా ఏన్కూర్ మండల పరిధిలోని అంబేద్కర్ కాలనీలో బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూరాకుల సైదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి విద్య పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు , స్కూల్ యూనిఫామ్ ,మధ్యాహ్న భోజనం వంటి ప్రయోజనాలు ఎన్నో కలుగుతున్నామని ప్రచారం చేశారు. అదేవిధంగా డిజిటల్ తరగతులు , ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు దీంతోపాటు గేమ్స్ కోసం గ్రౌండ్ ఉందినీ అని సైదయ్య తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచి ర్యాంకులుసాధించినట్లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల తో విద్యాబోధన జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో రాఘవరావు , పుల్లయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం రావినూతల,రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు





ఖమ్మం, బోనకల్,**(నేటి శుభోదయ):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల, రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల



సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రావినూతల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 122, రాపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 144 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల హక్కుల కోసం డ్రైవర్ల సేఫ్టీ కోసం అందరం పాటుపడదాం

### సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ యాడికి మండలం నూతన కమిటీ ఎంపిక




యాడికి మే 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల హెూండా షోరూం వద్ద మంగళవారం సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ తరఫున యాడికి మండలంలో నూతన కమిటీని నియమించడం జరిగిందని సేఫ్టీ డ్రైవర్ సౌత్ ఇండియా ఫౌండర్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ భాష తెలియజేశారు. మండల కమిటీలోకి ఎ రసూల్ , శ్రీరాములు ,వెంకటయ్య,పఠాన్ ఫరూక్, కంబగిరి, ఎస్ రసూల్,మహమ్మద్ ,శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఇంకా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డ్రైవర్లు ఈ భూమ్మీద ఎన్నో రూపాలలో ప్రజలకు అధికారులకు రాజకీయ నాయకులకు మరియు ప్రతి ఒక్కరికి డ్రైవర్ రంగం ద్వారా ఎన్నో గొప్ప సేవలు అందిస్తున్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతో ఆదాయం తెచ్చే డ్రైవర్లను గుర్తించే ముందుగా డ్రైవర్ల కంటే ఒకరోజు అనగా డ్రైవర్స్ డే గా అధికారికంగా క్యాలెండర్ రూపంలో వచ్చే విధంగా ప్రకటించాలి.



మా మొదటి డిమాండ్ ఇది అని తెలిపారు. డ్రైవర్స్ కి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి తద్వారా మా రంగానికి కావలసిన వనరులను ప్రభుత్వమే కల్పించాలి.ప్రమాదవశాత్తు డ్రైవర్ యాక్సిడెంట్ లో చనిపోతే అతని యొక్క కుటుంబాన్ని తక్షణమే 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వమే అతని కుటుంబానికి అందజేయాలి దానితో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. డ్రైవర్స్ కు సిటీలో దగ్గర్లో ఒక డ్రైవర్ కాలనీ ఏర్పాటు చేయాలి ప్రతి ఒక్క డ్రైవర్లకు స్థలము లేదా ఇల్లు నివసించడానికి ప్రభుత్వమే మంజూరు చేయాలి.మా డ్రైవర్స్ కు జీవిత బీమా 25 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ పాలసీని ఈ ప్రభుత్వమే ఉచితంగా మా డ్రైవర్ కు కల్పించాలి.డ్రైవర్లు డ్యూటీ నిమిత్తం బయటికి తీసుకుని వెళ్ళినప్పుడు చిన్న చిన్న కారణాల వల్ల డ్రైవర్లను దూషించడము అలాగే డ్రైవర్ల మీద చేయి చేసుకోవడం మరియు డ్రైవర్ల ప్రాణాలను సైతం తీస్తున్నారు ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై ప్రభుత్వమే కఠినంగా శిక్షించాలి అలాగే ప్రభుత్వమే హెూంశాఖ ద్వారా మరియు పోలీసులు ద్వారా మా డ్రైవర్లకు రక్షణ భద్రతను కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.మా డ్రైవర్ల సంబంధించి 50 సంవత్సరాలు పూర్తయిన పూర్తయి ఎనలేని సేవలు అందిస్తున్న డ్రైవర్లను గుర్తించి ప్రభుత్వమే 10,000 రూపాయలు నెలకు ఆ డ్రైవర్లకు పింఛన్ రూపంలో మంజూరు చేయాలి.మా డ్రైవర్స్ వారి కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డు మంజూరు చేయాలి హెల్త్ కార్డు ద్వారా ఎటువంటి వైద్యమైన మా డ్రైవర్లకు ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి ప్రతి ఒక్క హాస్పిటల్ నందు ఉచిత వైద్యం ప్రభుత్వమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.అన్వర్ భాష ( ఫౌండర్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ )రామకృష్ణ యాదవ్ ( ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ ) కిషోర్ కుమార్ ( ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ ) ఎస్ భాష ( గుత్తి సెక్రెటరీ ) యాడికి మండల డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

# జూన్ 5 లోపు ఐ.ఐ.హెచ్.టి. లో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలి

## చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్

మంథని /పెద్దపల్లి, మే -13 (నేటిశుభోదయ దినపత్రిక): జూన్ 5 లోపు ఐ.ఐ.హెచ్.టి. లో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 2025-26 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) బరఘ నందు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లోమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు.ఆసక్తి అర్హత కలిగిన యువకులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# అకాలవర్షాలవలన నష్టపోయిన ఉద్యాన రైతులనుఆధుకోండి

## నిమ్మ తోటలను పరిశీలించిన రైతు సంఘం సిపిఐ నాయకులు



యాడికి మే 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని చందన రోడ్డులో మంగళవారం రాత్రి గాలి వానకు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న నిమ్మ తోట



రైతు గొడ్డుమర్రి బయన్న, రమేష్ పొలాన్ని ఏపీ రైతుసంఘము సిపిఐ అద్వర్యములో పరిశీలించారు.జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ,యాడికి మండల కేంద్రానికి చెందిన రైతు లు బయన్న, రమేష్ తమకున్న మూడు ఎకరాల భూమిలో నిమ్మ చెట్లను నాటారు. మంగళవారం రాత్రి వీచిన గాలివానకు అకాల వర్షానికి సుమారు 35 చెట్లు నేలకొరిగాయి. సుమారు రైతుకు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. పంట చేతికొచ్చే సమయంలో చెట్లు నేలకొరవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు బయన్న, రమేష్ ప్రభుత్వం తమను ఆదు పోవాలని కోరారు. అదేవిధంగా కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో దైవాలమడుగు,, చందన గ్రామాల మధ్యలో ఆరు టిఎంసిల సాగు నీరు తాగునీరు ప్రాజెక్టు ఏర్పాటుకు



అంచనా వేశారున్నారు. కానీ అ ప్రాజెక్టు ఏర్పాటు అయితే యాడికి మండలంలో సాగునీరు సమస్య లేకుండా



ఉంటుందని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలని మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ కోరారు. ఈ అకాల వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులను జాతీయ విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి సిపిఐ నాయకులు బీసీ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

## భూపాల్ పల్లి డిపో మేనేజర్ ఏ.ఇందు ( చేరాల రవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)



మంథని /భూపాలపల్లి,మే -13 (నేటిశుభోదయ దినపత్రిక): భూపాలపల్లి భక్తులకు శుభవార్త ఈ నెల15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు కాళేశ్వరం లో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ.ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతీ పుష్కరాలు సందర్భంగా భూపాలపల్లి బస్టాండ్ నుంచి కాళేశ్వరం వరకు రోజూ 47 రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనంగా 70 ప్రత్యేక బస్సులు మొత్తం 130 ట్రిప్స్ నిర్వహించనున్నారు. బస్సు చార్జీలు ఈ విదంగా ఉన్నాయి. భూపాలపల్లి టూ కాళేశ్వరం ఫుల్ టికెట్ రేట్ 120 రూపాయలు హాఫ్ టికెట్ రేట్ 70రూపాయలు, హన్మకొండ టూ కాళేశ్వరం ఫుల్ టికెట్ రేట్ 250 రూపాయలు హాఫ్ టికెట్ రేట్ 140 రూపాయలు గా నిర్ణహించటం జరిగింది. ప్రయాణికులు ఈ ప్రత్యేక సదవకాశాన్ని వినియోగించుకొని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దివ్య దర్శనం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. మహాలక్ష్మి పథకం కూడా ఈ సేవలకు వర్తించనుంది.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### తల్లాడ మండలం కుర్నవెల్లి లో ధాన్య కొనుగోలు కేంద్రం తనిఖీ, తల్లాడ లో రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, తల్లాడ,**(నేటి శుభోదయ):** ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసింది, ఎంత మేర ధాన్యానికి డబ్బు చెల్లించినది అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్నీ సంచులు,



టార్పాలిన్ లు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, తల్లాడ ఎంపిడివో కార్యాలయంలో కల్లూరు డివిజన్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసు కోవాలన్నారు. ధాన్యం అన్లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అవసరం మేర హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, తరుగు, తాల్ పేరిట రైతుల నుండి కోతలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతుకు నష్టం కల్గిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పౌరసరఫరాల ఆర్ఐ లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళి



గుడివాడ, మే 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ నియోజకవర్గం బుద్ధ పూర్ణిమ అమరవీరుల ఘన నివాళులు కార్యక్రమం జరిగింది గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నుంచి బంటుమిల్లి రోడ్ లో గల బౌద్ధ స్తూపం వరకు పాదయాత్ర చేస్తూ ఈ యాత్రను జాతీయ జెండా జండా ఊపి ప్రారంభించిన గుడివాడ స్టేడియం కమిటీ అధ్యక్షులుయలవర్తి శ్రీనివాసరావు బుద్ధం శరణం గచ్ఛామి అని నినాదాలతో జోహార్ అమరవీరుల జోహార్ అని పాదయాత్ర సాగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎక్స్ పీసీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ చంటి పిరమిడ్ రాజకుమారి, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పొంగులేటి జయరాజు, పెనమనేని వేణుగోపాలరావు పల్లెబాట



రాజా కృష్ణాజిల్లా బౌద్ధ డైరెక్టర్ రామకృష్ణ, దినకర్ తెలుగుదేశం నాయకులు అంబేద్కర్ అభిమానులు బౌద్ధ అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాల్లో రేవతి హై స్కూల్ విజయభేరి




శంకర్‌పల్లి **(నేటి శుభోదయ):** తెలంగాణ సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ విద్యార్థులు విజయదంకా మోగించారు. పట్టణ పరిధిలోని 15 వ వార్డు సాయి కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గండేటి వెంకటేష్ గౌడ్ కుమారుడు తేజస్ చంద్ర గౌడ్ 500 మార్కులకు 490 మార్కులు సాధించాడు. అదే విధంగా సిహెచ్ హాసిని 476, జి పూజిత 469, వై అక్షయ 468, జె పూజిత 459 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ పావని.. తేజస్ చంద్ర గౌడ్ విద్యార్థికి మేమెంటో అందజేసి, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తేజస్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ తాను రోజుకు 4-5 గంటలు చదివే వాడినని తెలిపాడు. టాపిక్ అర్థం చేసుకోవడంపైనే ఫోకస్ చేశానన్నాడు. ఈ క్రెడిట్ తల్లిదండ్రులు, టీచర్లకే దక్కుతుందని చెప్పాడు.

# రాజీవ్ యువ వికాస ఎంపికకు

## సిబిల్ స్కోర్ అవగాహన లేని ప్రచారం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




ఇల్లందు, ఖమ్మం,**(నేటి శుభోదయ):** యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం. ఈనెల 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీకి , 28 నాటికి శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గ వల్ల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వపరంగా 57 వేల ఉద్యోగాలు ఇచ్చాము, జాబ్ క్యాలెండర్ ని కూడా ప్రకటిస్తాం అయినా ఉద్యోగ అవకాశాలు రానీ నిరుద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా యువత స్వయం శక్తితో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం. సిబిల్ స్కోర్ సామాజిక మాధ్యమాల అవగాహన లేని ప్రచారం. గత నాలుగేళ్లుగా ఎస్సీ ఇతర కార్పొరేషన్ల లోన్లు తీసుకునే వారికి కాకుండా కొత్తవారికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ ధ్యేయం. ఇల్లందు మహబూబాబాద్ ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వినతుల మేరకు బయ్యారం ప్రాజెక్టు తులారం ప్రాజెక్టుపై సర్వే చేసి ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చేలా చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను పదేళ్లు పాలించిన బారాస ఉద్యోగాలు కానీ స్వయం ఉపాధి పొందేలా కానీ ఎటువంటి పథకాలు అమలు చేయలేదు అని తెలిపారు.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన సభ్యులు

## డివిజన్ మీడియా అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్




మంథని, మే -13 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మర్యాదపూర్వకంగా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను అన్ని విధాల తీర్చిదిద్ది ఆదర్శవంతంగా ముందుకు తీసుకెళుతున్న అధ్యక్షుని కార్య దక్షతను అందరూ కొనియాడారు.తనను సమిష్టిగా సన్మానించిన కార్యవర్గ కమిటీని, సభ్యులను అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అభినందించారు. డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఇదే ఐక్యతను చాటుతూ నాణ్యమైన వార్తలను విభిన్న శైలిలో సమాజానికి అందించాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, కోశాధికారి గడిపల్లి అజయ్,సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, కార్యవర్గ సభ్యులు గువ్వల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి వాసు గౌడ్, కార్యనిర్వాహన అధ్యక్షులు చేరాల రవీందర్, మంథని మండల కన్వీనర్ చిలువేరి మహేందర్, దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షులు కాసర్ల శంకర్,రామడుగు సాయి శ్రీనివాస్, వివిధ కమిటీల సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, ఆకుల రాజు, రావుల రాజ్ కుమార్, ఏగోలపు సంతోష్ గౌడ్,ఆకుల వేణు తో పాటు జర్నలిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# పిడుగు పడి పాడి ఆవు మృతి



పులిచెర్ల, మే 13,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం గడ్డంవారి పల్లి పంచాయతీ ఉప్పువడ్డిపల్లిలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన పాడి రైతు నీరు గట్టు చంగయ్య తన పాడి అవును ఇంటి ముందర చెట్టు వద్ద ఉంచగా పిడుగు పడటంతో ఆవు మృతి చెందింది. రూ 80000 విలువ కలిగిన పాడి ఆవు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. పాడి ఆవు పై రైతు జీవనం సాగిస్తున్నాడు. ఇదే సమయంలో చెట్టు కింద ఉన్న గ్రామానికి చెందిన బాలుడికి పిడుగుపాటు శబ్దానికి ముక్కు,చెవిలో నుంచి రక్తం రావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

# ఈసం జ్యోతిర్మయి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## డాక్టర్ పి రాజశేఖర్ సీనియర్ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్.

## బండారు చంద్రరావు "బీసీ ఆర్" ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్యోతిర్మయికి సన్మానం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మే 13,**(నేటి శుభోదయ):** ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో పిహెచ్డీ చేసి డాక్టరేట్ పొందిన భద్రాచలం డివిజన్ కు చెందిన ఈసం జ్యోతిర్మయకు బండారు చంద్రరావు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమాని కి బిసిఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ జ్యోతిర్మయి ఫిజిక్స్లో డాక్టరేట్ పొందటం భద్రాచలం ఏజెన్సీకే గర్వకారణమని అన్నారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. వారి తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం వి వి ఎస్ నారాయణ ట్రస్టుల జిల్లా కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి తదితరులు మాట్లాడుతూ. జ్యోతిర్మయి కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి రాజశేఖర్ జ్యోతిర్మయిని శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్చం మెమొంటో అందించారు. ట్రస్టు సభ్యులు ఆమె తండ్రి అనంతయ్య ని కూడా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు రామ్మోహన్ రావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, రాజబాబు తదితరులు పాల్గొని జ్యోతిర్మయ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వైవి రామారావు, డి లక్ష్మీ, కొలగాని రమేష్, ఎం లీలావతి, యు జ్యోతి, జీవనజ్యోతి, బిబిజి తిలక్, కోరాడ శ్రీనివాసరావు, ఎస్ భూపేందర్, ఎస్ అజయ్ కుమార్, కుంజా శ్రీనివాసరావు, ధనకొండ రాఘవయ్య, కే రవి తదితరులు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో గంగ జాతర ఉత్సవాలు



పులిచెర్ల, మే 13,(నేటి శుభోదయ) : పులిచెర్ల శ్రీ గంగమ్మ ఆలయంలో మంగళవారం గంగ జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆలయంలో ఉదయం అమ్మవారికి సహస్ర కలసాభిషేకం నిర్వహించి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు మహిళలు అమ్మవారికి పొంగళ్ళ నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు జరిపారు.

# తెలంగాణలో పోలీస్ వాహనాలకు మరోసారి పెట్రోల్, డీజిల్ కరువు




హైదరాబాద్,**(నేటి శుభోదయ):** పోలీస్ వాహనాలు, స్టేషన్ మెయింటెనెన్స్‌కు కూడా డబ్బులు రాక తిప్పలు పడుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తుంది. చేతి నుంచి ఖర్చు చేసి ఇబ్బంది పడుతున్న పోలీసులు. జనవరి నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు పెండింగులో ఉండటం తో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికిపైగా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి అని తెలుస్తోంది.సిరిసిల్ల, రామగుండంలో రూ.40 లక్షలకు పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాహన మెయింటెనెన్స్ బిల్లులు కూడా కరువు అవుతుంది. మూడు నెలలుగా రాని స్టేషన్ నిర్వహణ బడ్జెట్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో స్టేషన్ మెయింటెనెన్స్ డబ్బులు మూడు నెలలుగా రావడం లేదని సమాచారం. దీంతో చాలాసార్లు తామే తొలుత చేతి నుంచి ఖర్చు చేసి, బిల్లులు వచ్చాక సర్దుబాటు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న పోలీసులు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తిలో వెంకటేష్ కురుమ సమస్యలపైన పర్యటన



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే13(నేటి శుభోదయ): బిఆర్ఎస్ పార్టీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కురుమ అధ్యక్షతన మైలార్ దేవ్ పల్లి కార్యక్రమాన్ని ఈరోజు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తిలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించడం జరిగింది, అక్కడి ప్రజలు గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్నార లేక మారుమూల గ్రామంలో ఉన్నార అనే పరిస్థితిల్లో వినాయక్ నగర్ ప్రజలు ఉంటున్నారు అన్నారు.ఎలాంటి సౌకర్యాలు లేకుండా రోడ్లు లేకుండా కనీసం మంచినీళ్లు కూడా రాని



పరిస్థితిలో వచ్చిన మంచినీళ్ల కోసం ప్రజలు నిత్యం చేసే పనులు మానుకోని ఉంటే వచ్చే మంచినీరు కూడా సన్నగా వచ్చి రెండు బిందెల కన్నా ఎక్కువ రాని పరిస్థితి నెలకొన్న దుస్థితి చూస్తే ఆవేదన కలుగుతుంది అన్నారు, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు గెలుపించిన ఆ నాయకుల ఇళ్ల దగ్గరికి వెళ్లి చెప్పిన జలమండలి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన వారు పట్టించుకోని పరిస్థితి, అధికారులు మాత్రం పర్యటించిన రోజు నీరు పుష్కలంగా వస్తాయి వారు వెళ్ళిన తర్వాత మాత్రం నెలలు గడుస్తున్న పరిస్థితి యధావిధిగానే ఉంటుంది కనీసం రోడ్లు మరమ్మత్తులు చేయక పోగ స్ట్రీట్ లైట్లు లేక చీకటి నెలకొని బస్తీలల్లో మనుషులు లేని ఇళ్లను టార్గెట్ చేసుకొని దోపిడీదొంగలు ఇల్లులను గుల్ల చేసి పోతున్నారు అని విమర్శించారు , కనీసం ఉన్న లైట్లకు కూడ మరమ్మతులు చేయట్లేరు జి.హెచ్.ఎమ్.సి అధికారులు, అందరు అక్కడ అంధకారంలో జీవిస్తున్నామని వినాయక్ నగర్ ప్రజలు గోడు వెళ్ళ బొసుకుంటున్నారు, బస్తీ వాళ్లతో మాట్లాడిన వెంకటేష్, వారికి త్వరలోనే అన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్, రాము యాదవ్, యువత అధ్యక్షులు అక్కం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మంచర్ల చిరంజీవి, అరుణ్ ముదిరాజ్, ఎడ్ల కాడి సూర్యం, కొంపల్లి జగదీష్,ఈర్లపల్లి ప్రవీణ్, భగవాన్ దాస్, సరితా మహేష్, రాజు ఆపో్కో,వెంకటరమణ, రాజు, భాస్కర్, అశోక్ కుమార్, మల్లేష్, శేఖర్, భూదేవి, అరుణ రెడ్డి, లక్ష్మీదేవం, అమ్మ, పారిజాతం, టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ కురుమ సంఘం ఏకగ్రీవం

## అధ్యక్షునిగా కొత్తపల్లి రాజమౌళి - ప్రధాన కార్యదర్శి బీర్ల సురేష్



శంకర్ పల్లి మే 13(**నేటి శుభోదయ**): శంకర్పల్లి మున్సిపల్ కురుమ సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుని గా కొత్తపల్లి రాజమౌళి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కిష్టగోని సదానందం, రంగారెడ్డి



జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేసి శంకర్పల్లి మున్సిపల్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గౌరవ అధ్యక్షులు గా బీర్ల వెంకటేశం (అడ్వకేట్) అధ్యక్షులు కొత్తపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు కంకంటి బిక్షపతి, సనికే ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బీర్ల సురేష్, సంయుక్త కార్యదర్శి ఈశ్వరయ్య, కార్యదర్శులు చేవెళ్ల పాండు, ఎస్ వెంకటేష్, అంజయ్య, కోశాధికారి రాగులపల్లి రామచంద్రయ్య, సలహాదారులు కే సత్తయ్య, పాండు, దేవ ఈశ్వరయ్య, మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం మే 13 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్లగా ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు బాగా పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి , మాజీ జెడ్పిటిసి భూపతిగాళ్ల మైపాల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మంకాల శేఖర్ రెడ్డి , నాయకులు జడల రవీందర్ రెడ్డి , రమేష్ , మంచి రెడ్డి వెంకట్ రెడ్డి,పట్నం బీరప్ప, పసల గోపాల్,పిట్టల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి నది పుష్కరాలకు ప్రత్యేక బస్సులు....ఆర్ఎం జ్యోత్స్న



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల సందర్భంగా సరస్వతి నది తీరాన అనేక పుణ్యస్నాన ఘాట్లు ఏర్పాటుచేయబడ్డాయి. భక్తులు ఈ పుణ్యస్నాన మహోత్సవాన్ని సందర్భించి పుణ్యం పొందవచ్చును.ఈ నెల 15 వ తేదీ నుండి 26వ తేదీ వరకు భూపాలపల్లి కాళేశ్వరంలో జరిగే సరస్వతి నది పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. భక్తులందరూ పుష్కర పుణ్యస్నానాలు ఆచరించి పునీతులు కాగలరు.ఇట్టి పుష్కర పుణ్యస్నానాలకు టిజిఎస్ఆర్టీసీ,నిజామాబాద్ రీజియన్ నుండి స్పెషల్ హైర్ పద్ధతిలో బస్సులపై పుష్కర స్నాన ఘాట్లకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఆర్టీసీ బస్సులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా డిపాజిట్ లేకుండానే ముందస్తుగా బస్సులను బుక్ చేసుకొని, చౌకైన,సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలనీ, నిజామాబాద్ రీజినల్ మేనేజర్ టి. జోస్నా తెలిపారు.బుకింగ్ కొరకై ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయి. నిజామాబాద్ 9849500725, ఆర్మూర్ 7382843133, బోధన్ 9959226022, బాన్సువాడ 9491105706, కామారెడ్డ 7382843747 ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకొని చౌకైన, సురక్షిత,సుఖవంతమైన ప్రయాణంతో భక్తులు ఈ పవిత్ర సరస్వతి పుష్కరాలలో పాల్గొని పుణ్యస్నానం ఆచరించ గలరని కోరారు.

# వీర జవాన్ మురళి నాయక్ కు నివాళిగా క్యాండిల్ షో



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే13(నేటి శుభోదయ): శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో మురళి నాయక్ కు నివాళిగా క్యాండిల్ షోకిప్రజలు తందోప తండలుగా కాలనీలు వాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని శివరాం పల్లి ప్రశాంత్ కాలనిలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు.దేశ రక్షణలో రక్షణ విధులు ఎనలేనివని, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రుమూకలను ఎదిరించి మనకు అండగా ఉన్నారని ఐక్యత వెల్ఫేట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డి రమేష్, అధ్యక్షులు పద్మరం, వెంకటేష్, ఉపాధ్యక్షులు డి, ఆంజనేయులు, రమాకాంత్, లు కొనియాడారు.



కాశ్మీర్ బార్డర్లలో పాకిస్తాన్ ఉగ్ర వాదులతో విరోచితంగా పోరాటం చేస్తూ వీర మరణం పొందిన మురళి నాయక్ యావత్తు భారత ప్రజలు ఘనమైన నివాళులర్పించాల్సిన అవసరం గురించి.శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో మురళి నాయక్ అమర హై అంటూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో మురళి నాయక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం



భారతదేశం పాకిస్తాన్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధం సరైనది కాదని ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా ఉంది విచారకరమన్నారు. ఆక్రమిత కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత సైనికులపై కాల్పులు జరపడం ఎంతవరకు సమయమని ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆడుతున్న నాటకాలను భారత ప్రభుత్వం ఏమాత్రం సహించదని నరేంద్ర మోడీ వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించిన అనిల్ కుమార్, గోపాల్ రెడ్డి, రమాకాంత్, సిద్ధం శ్రీనివాస్, శ్రీనివాస్, రమేష్, పెద్ద సంఖ్యలో యువకులు ఉన్నారు. మురళి నాయక్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ విధుల్లో కొవ్వతులతో ర్యాలీ నిర్వహించారు.

# 9.3 కేజీల గంజాయి పట్టివేత..

## బజాజ్ పల్సర్, హోండా యునికార్న్ స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం,మే 13,(**నేటి శుభోదయ**): ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ మరియు హోండా యునికార్న్ వాహనాల్లో ఆంధ్రప్రదేశ్ కి అక్రమంగాతరలిస్తున్న గంజాయిని మంగళవారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ద్విచక్ర వాహనాలు (బజాజ్ పల్సర్ మరియు హోండా యునికార్న్) మరియు ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. గంజాయి తూకం వేయగా 9.3 కేజీలు ఉన్నట్లు దాని విలువ 4.65 లక్షలుగా నిర్ధారించారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

# వైద్యం అదొక ప్రైవేటు రాజ్యం

## నిబంధనలన్నీ బేఖాతరు?
## యదేచ్ఛగా పరిమితికి మించి ఆపరేషన్లు
## కానరాని పార్కింగ్ ప్లేస్
## జాడ లేని రెన్యువల్స్
## పట్టించుకోని ఫైర్ సేఫ్టీ
## పత్తాలేని పొల్యూషన్ బోర్డ్
## తప్పుని తప్పు అని అంటే తప్పుడు పిటిషన్లు

ఖమ్మం, (**నేటి శుభోదయ**): జిల్లాలో వైద్యం అంటేనే అదొక ప్రైవేటు ఇష్టారాజ్యంగా మారింది. జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నస్టిక్ సెంటర్లు లేబరేటరీలు నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఒక్కో లేబరేటరీ,స్కానింగ్ సెంటర్లు ఇస్తున్న రిపోర్టులకు పొంతన లేకుండా పోతుందని, వీటిని ఆధారంగా చేసుకుని కొన్ని ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేస్తుండటంతో వైద్యం వికటించి ప్రాణాపాయం తలెత్తున్న పరిస్థితులు అనేక ఉన్నాయని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న పలు ఆసుపత్రులు గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోకుండానే వైద్య సేవలు కొనసాగి స్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో క్లినిక్ లు, లేబరేటరీలు, డెంటల్ ఆసుపత్రులు, దయాగ్నస్టిక్ సెంటర్లు, ఫిజియోథెరపీ యూనిట్లు ఏర్పాటు చేయాలంటే వివిధ విభాగాల నుంచి అనుమతులు తప్పనిసరి. వీటిని ఏర్పాటు చేసే భవనాలకు మునిసిపల్, పంచాయతీ అనుమతులు, అగ్నిమాపక శాఖ,ఐఎంఏ సభ్యత్వం,వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,వైద్య పరీక్షలు సామాగ్రి వివరాలు,కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి,స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు,ఫార్మసీ సిబ్బంది,ఆడిట్ నివేదిక ఇలా అన్ని రకాల అనుమతులతో రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలి. కానీ కొంతమంది నిర్వాహకులు మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ను సైతం తుంగలో తొక్కి కొన్ని అనుమతులను మాత్రమే తీసుకొని తమకున్న ఆర్థిక,అంగ బలంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. జిల్లా కేంద్రానికి సుమారు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైరా మండలంలో నెల కొల్పిన కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వం నిబంధనలన్నింటిని బేఖాతరు చేస్తూ యదేచ్ఛగా పరిమితికి మించి ఆపరేషన్లు చేస్తున్నారని,కొన్ని ఆసుపత్రులకు పార్కింగ్ ప్లేస్ కూడా సరిగ్గా లేదని, మరికొన్ని హాస్పిటల్స్ లో రిజిస్ట్రేషన్ లోనే డాక్టర్ పేర్లు ఉంటాయని,వైద్యం మాత్రం మరొకరు చేస్తారని, మెడికల్ షాపులు,ల్యాబ్లు కూడా వేరే వాళ్ళ సర్టిఫికెట్ల తోటి వైద్యులే నడిపిస్తూ ఉంటారని,హాస్పిటల్స్,వైద్యుల రెన్యువల్స్ కూడా సరిగా లేవని,ఫైర్ సేఫ్టీ ఊసే ఉండదని, పొల్యూషన్ బోర్డు అనుమతులు కూడా పూర్తిస్థాయిలో లేకపోయినా జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### తప్పుని తప్పు అంటే తప్పుడు పిటిషన్లు

గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్టు ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలపై వస్తున్న వరుస కథనాలతో ఉలిక్కిపడిన కొందరు ప్రైవేటు హాస్పిటల్ యజమానులు ప్రతిరోజు వార్తలు ప్రచురించి తమని బెదిరిస్తున్నారు అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటూ,వార్తలు ప్రచురించే వ్యక్తి ఎవరో కూడా కనీసం తెలుసు కోకుండా,ముఖ, మాట పరిచయం కూడా లేని వ్యక్తిపై తమకున్న ఆర్థిక,అంగ బలంతో అసత్య ఆరోపణలతో బెదిరింపు అనే పదానికి కొత్త అర్థం చెబుతున్నారని రాజకీయ విశ్లేషకులు చర్చించు కుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రమాలకు పాల్పడకుండా ప్రజలకు వైద్యం అందించినప్పుడు పేరు ప్రచురించని వార్తలకు అంతలా భయపడాల్సిన అవసరం వెనక ఉన్న అంతర్యేమిటిని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ఒకవేళ తప్పు చేసి ఉంటే సరిదిద్దుకోవటానికి ప్రయత్నం చేయాలి కానీ తమకున్న ధన బలంతో వ్యవస్థలన్నీ తమ గుప్పెట్లోనే ఉంటాయని భావించి తప్పుని తప్పు అని ప్రశ్నించే ప్రతి ఒక్కరిని బెదిరించుకుంటూ మెడికల్ మాఫియాని తమ గుప్పెట్లో ఉంచుకొని అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడటేమిటని పలువురు మేధావులు,విశ్లేషకులు జిల్లా అధికారులను ప్రశ్నిస్తున్నారు.

### జిల్లా అధికారి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితురాలు

గత కొంతకాలం క్రితం వైరాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లే వైద్యుల నిర్వాకంతో 35 సంవత్సరాలకే తన పని కూడా తాను చేసుకోలేక నిర్జీవంగా మారానని,ఇటీవల కాలంలో ఓ దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో తన సమస్యను కూడా జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చానని తెలిపింది.

### అధికారులారా స్పందించండి

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు వేలల్లో ఆపరేషన్ చేస్తున్నామని బహిరంగ ప్రకటనలు ఇస్తుంటే, అసలు ఆ ఆసుపత్రులు అన్ని ఆపరేషన్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడే చేశారా? అన్ని నిబంధనలు పాటిస్తున్నారా? అన్ని ఆపరేషన్లు ఏ డాక్టర్లు చేశారు?ఎవరికి చేశారు? రోజుకి ఎన్ని చేశారు? అన్ని ఆపరేషన్లు చేయాలంటే ఆసుపత్రిలో ఎన్ని బెడ్స్ కి పర్మిషన్ ఉండాలి? ఎన్ని ఉన్నాయి అనే విషయాలపై దృష్టి సారించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇంట్లో వాళ్ల, బయటోళ్ల

## కవితపై సొంత పార్టీ నేతలే కుట్రలు చేస్తున్నారా
## బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కవిత అంటే గిట్టని వాళ్లు ఉన్నారా?
## పార్టీలో ఆమె మీద కుట్రలు జరుగుతున్నాయా?
## స్వయానా కేసీఆర్ కుమార్తె మీద కుట్రలు, దుష్ప్రచారాలు చేసేంత దమ్ము బీఆర్ఎస్‌లో ఎవరికుంది?
## వాళ్లెవరో కవితకు ఆల్రెడీ తెలిసిపోయిందా?
## పార్టీ వాళ్లయినా సరే తీవ్ర చర్యలన్న పదం ఆమె నోటి నుంచి ఎందుకు వచ్చింది?
## గులాబీ దళంలో అసలేం జరుగుతోంది?



హైదరాబాద్, (**నేటి శుభోదయ**): తెలంగాణలో రాజకీయ అగ్గి ఈసారి డిఫరెంట్‌గా రాజుకోబోతోందా అంటే అవును అలాగే కనిపిస్తోందని చెబుతున్నారు పొలిటికల్ పరిశీలకులు. బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అంటున్నారు. తాజాగా మీడియాతో కవిత అన్న మాటలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. సామాజిక తెలంగాణ విషయమై ఈనెల మొదట్లో కవిత అన్న మాటల సెగలే ఇప్పటికీ తగ్గలేదు. దాని మీద చర్చ జరుగుతుండగానే మరోసారి బాంబు పేల్చారామె. గడిచిన పదేళ్లలో సామాజిక తెలంగాణ పరిపూర్ణంగా రాలేదని, ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా పెరగాల్సి ఉందని అప్పుడు అన్నారామె. తాను 47 నియోజకవర్గాల్లో పర్యటించానని, దాన్నిబట్టే చెబుతున్నానని అన్నారు కవిత. ఆ పదేళ్ళు అధికారంలో ఉంది బీఆర్ఎస్సే కదా అయినా, ఆమె అలా ఎందుకు అన్నారంటూ గడిచిన పది రోజులుగా ఇంటా బయటా చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో తాజాగా కవిత అన్న మాటలు కాక పెంచాయి. బీఆర్ఎస్ మీద తెలంగాణ ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందని ఓ వైపు చెబుతూనే జైలు జీవితం ప్రస్తావన తీసుకువచ్చారు కవిత. సోషల్ మీడియాలో తనను ఇష్టానుసారం ట్రోలింగ్ చేస్తున్నారని, ఆరు నెలలు జైల్లో ఉండి వచ్చాను. ఇంకెంత కష్టపెడతారు నన్ను అంటూ భావోద్వేగానికి గురయ్యారామె. తన మీద దుష్ప్రచారం సరికాదన్నారు. అయితే, తాను ఏం మాట్లాడినా సోషల్ మీడియాలో నెగెటివ్‌గా ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఆపాల్సిన బాధ్యత పార్టీగా బీఆర్ఎస్ మీద కూడా ఉందని అన్నారు కవిత. ఆ విషయమై త్వరలోనే పార్టీ అధికారికంగా ఫిర్యాదు చేస్తుందని ఆశిస్తున్నానని, ఒకవేళ అలా చేయకుంటే తానే వ్యక్తిగతంగా వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. తనను అస్సలు రెచ్చగొట్టొద్దని, ఒకవేళ రెచ్చగొడితే గనక ఇక నుంచి రియాక్షన్ కూడా గట్టిగానే ఉంటుందని సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తన మీద దుష్ప్రచారం చేస్తున్నవాళ్ళు ఎవరో తెలుసని, వాళ్ళ పేర్లు త్వరలోనే బయట పెడతానంటూ గట్టిగా రియాక్ట్ అయ్యారు ఎమ్మెల్సీ. అలా దుష్ప్రచారం చేసే బ్యాచ్ మా పార్టీలోనూ ఉండవచ్చు, వేరే పార్టీ కూడా ఉండవచ్చంటూ కొత్త అనుమానాలకు తెర తీశారు. వాళ్లు సొంత పార్టీ వాళ్ళైనా, బయటి వాళ్లైనా చర్యలు మాత్రం తీవ్రస్థాయిలో ఉంటాయంటూ స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారామె. ఒక ఆడపిల్లని ఎందుకు ఇన్ని కష్టాలు పెడుతున్నారు అది వాళ్లకు న్యాయమేనా అంటూ ఆవేదనగా ప్రశ్నించారు. అంత ఇబ్బంది పెడుతోందని ఎవరని అడిగితే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుల్లాగా మీరే తెలుసుకోండంటూ. విలేకరుల కోర్టులోకే బంతిని విసిరేశారామె. ఆ సంగతి ఎలా ఉన్నా ఆమె పేల్చిన బాంబు చుట్టూనే కొత్త చర్చ మొదలైంది. కాగా, బయట సంగతి సరే.. కవితను ఇబ్బంది పెట్టేవాళ్ళు బీఆర్ఎస్‌లో కూడా ఉన్నారా? సొంత పార్టీ వాళ్ళయినా సరే అన్న మాటని ఆమె ఎందుకు వాడతారని ప్రశ్నిస్తున్నారు పొలిటికల్ పండిట్స్. అసలు గులాబీ పార్టీలో కేసీఆర్ కుమార్తెను ఇబ్బంది పెట్టేంత దమ్ము, ధైర్యం ఎవరికి ఉన్నాయి? ఆ అవసరం ఎవరికుందని మాట్లాడుకుంటున్నాయి రాజకీయవర్గాలు. పార్టీ టాప్ ఫోర్‌లో ఉండే కవితను ఇబ్బందులు పెట్టేంత సీన్ ఎవరికి ఉందంటూ కేడర్, ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ఆరాలు తీసేస్తూ ఎవరికి నచ్చిన విశ్లేషణలు వాళ్ళు చేసేస్తున్నారు. టైం వచ్చినప్పుడు వాళ్ళ పేర్లను తానే బయటపెడతానని ఆమె అన్నారు కాబట్టి ఈపాటికే ఎమ్మెల్సీకి ఫుల్ క్లారిటీ వచ్చి ఉంటుందని, ఆమె ఎవరెవరి పేర్లు, ఎప్పుడు బయటపెడతారోనని ఉత్కంఠగా చూస్తున్నారు తెలంగాణ రాజకీయ పరిశీలకులు. ఇక సోషల్ మీడియా ట్రోలింగ్స్‌పై పార్టీగా బీఆర్ఎస్ ఫిర్యాదు చేయకుంటే వ్యక్తిగతంగా చేస్తానని ఎందుకు అన్నారు? అంటే పార్టీ మీద ఆమెకు నమ్మకం లేదా అన్నది మరో క్వశ్చన్. ఇలా ఒకదానికొకదాన్ని లింక్ చేసి చూసుకుంటూ రకరకాల విశ్లేషణల్లో మునిగితేలుతున్నాయి తెలంగాణ రాజకీయ వర్గాలు.

# చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కుల్చాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పున: నిర్మించాలి.
## మే 15న ఇంద్రపార్క్ వద్ద మత్స్యకారుల మహా ధర్నా జయప్రదం చేయండి.
## టీఎంకే ఎంకేఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు,

ఇబ్రహీంపట్నం మే 13 ( నేటి శుభోదయ): తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో ని ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వద్ద ఈరోజు మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా ఫోస్టర్, కరపత్రాలను టీఎంకే ఎంకేఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, దండుమైలారం ముదిరాజ్ సంఘం కుల పెద్ద రావణమోని బుగ్గరాములు,మత్స్య సొసైటి అధ్యక్షులు పిట్టల బాల్ నర్సింహ్మా, మేకల రాఘు, కార్యదర్శి మాజీ అధ్యక్షుడు దాసరి రాజయ్య,యాట కుమార్,పిట్టల రమేష్,దుస క్రిష్ణ,పుల దర్శన్ దర్శమోని ఈశ్వర్ లతో కలిసి ఆవిష్కరించారులి అనంతరం టీఎంకే ఎంకేఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట




క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాంకులను ఎందుకు కుల్చివేసారని ప్రశ్నించారు మత్స్యకార సంఘాలతో చర్చించకుండా కనీసం మా గ్రామ సొసైటి జిల్లాలోని పెద్ద సొసైటి అని మాకు కూడా సమాచారం ఇవ్వకుండా ఎలా కుల్చివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు మా సంఘం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు పెంచి ప్రభుత్వమే చేపల ఉత్పత్తి చేసి ఇవ్వాలని కొత్త ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని మేము కోరుతుంటే ఉన్న ట్యాంకులన్నీ కూల్చేసి కొంతమంది కాంట్రాక్టర్లు కమిషన్ల ఏజెంట్లు బ్రోకర్లు బ్రతకడానికి ప్రజలకు అందుబాటులో లేని స్థలంలో చేపల మార్కెట్ కట్టడం సరైంది కాదని విమర్శించారు. ఇది మత్స్య శాఖ అధికారుల అవగాహన లేమి తనమని ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాంటి అధికారుల వల్ల జిల్లాలో ఉన్న మత్స్య సొసైటీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్న వెంటనే ఎర్పాటు చేయాలని చేపల మార్కెట్ ఇబ్రహీంపట్నంలో జన సాంద్రత ఉండే చోట నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో మత్స్యకారులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉన్న భూమి సర్వే చెయించి అద్దురాళ్లు ఎర్పాటు చేయాలని డిమాండ్ చేసారు అదే విధంగా ప్రతి మత్స్య సొసైటీ అకౌంట్స్ నగదు జమచేయాలని,50 ఎడ్లు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పించన్లు ఇవ్వాలని తదితర మత్స్యకారుల సమస్యలపై ఎల్లుండి మే 15 న మత్స్యకారుల జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా ఇంద్రపార్క్ వద్ద మత్స్యకారుల మహా ధర్నా రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తుందని మండలంలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కేంద్రంలో ప్రారంభమైన ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు....

## అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బాలకృష్ణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(**నేటి శుభోదయ**): విద్యా విభాగంలో అందులో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షణ ఇచ్చే విషయంలో తెలంగాణా రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ప్రారంభించారని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంవో) బాలకృష్ణ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి అశోక్ ఆదేశాల మేరకు కరిక్యులార్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అనే అంశంపై ఐదు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమాన్ని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పడకంటి శ్రీనివాస్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఏఎంవో బాలకృష్ణ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దివ్యాంగ విద్యార్థులకు సాధారణ తరగతి గదిలో సాధారణ విద్యార్థులతో పాటు విద్యా బోధనపై అవగాహన కల్పించారు. అనంతరం ఐఈ



కో ఆర్డినేటర్ పడకంటి శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల శిక్షణలో భాగంగా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవడానికి ప్రత్యేక ఉపాధ్యాయులకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల శిక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధనేతనిస్తోందన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో సైతం దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ నిస్తున్నామన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ జయరాం నాయక్ రిహాబిలిటేషన్ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. సమాజంలో ఉన్న నిపుణుల కొరతను అధిగమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్కూల్ ఉపాధ్యాయురాలు సునీత మాట్లాడారు. అనంతరం డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డీఆర్పీ)లు శ్రీనివాస్ రెడ్డి, మురళి, మమత, ప్రకాష్, రాజన్న మొదటి రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. జిల్లా?? వ్యాప్తంగా ఉన్న స్కూల్ అసిస్టెంట్స్, ఎస్జీటీ ప్రత్యేక ఉపాధ్యాయులు, ఇక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ (ఐఈఆర్పీ)పాల్గొన్నారు.

# 3 కిలోల గంజాయి పట్టివేత

ముగ్గురు వ్యక్తులపై కేసు




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ వేల్పూర్ గ్రామాలలో గంజాయి అమ్ముతున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి యాళ్ల రిశ్వంత్, షేక్ సమీర్, షేక్ కరీం అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి సోమిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వేల్పూర్ గ్రామంలో రిశ్వంత్ 750 గ్రాముల గంజాయిని అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో అతని వద్ద నుండి ఒక బైక్ మొబైల్ ఫోన్ 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఆర్మూర్ పట్టణంలో సోదరులు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు సమీర్,కరీం ల నుండి 2.3 కిలోల గంజాయిని రెండు బైకులను,రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు మొత్తం మూడు కేసులు నమోదు చేసి ముగ్గురు వ్యక్తుల నుండి 3.050 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి అమ్మిన కొన్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో సీఐ వెంకటేష్,ఎస్సై నరసింహ చారి సిబ్బంది భూమన్న,గంగారాం,విష్ణు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని మై భారత్ ఆహ్వానిస్తోంది

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ,మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి దేశవ్యాప్తంగా ఉత్సాహం కలిగిన యువతను సమీకరిస్తోంది.ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు మరియు సంక్షోభ సమయాల్లో జాతీయ ప్రయోజనంలో కీలక పాత్రలు పోషించడానికి యువ పౌరులను శక్తివంతం చేయడానికి ఈ దేశవ్యాప్త పిలుపు ఒక సమిష్టి ప్రయత్నంలో భాగం.ప్రకృతి వైపరీత్యాలు,ప్రమాదాలు, ప్రజా అత్యవసర పరిస్థితులు మరియు ఇతర ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలనను పూర్తి చేయగల బాగా శిక్షణ పొందిన, ప్రతిస్పందించే మరియు స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించడం ఈ ఉద్దేశం యొక్క ముఖ్య లక్ష్యం.ప్రస్తుత పరిస్థితులు ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా, బలమైన,కమ్యూనిటీ ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నది. విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం ద్వారా పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తారు.వీటిలో రెస్క్యూ మరియు తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స మరియు అత్యవసర సంరక్షణ,ట్రాఫిక్ నిర్వహణ, జనసమూహ నియంత్రణ, ప్రజా భద్రత మరియు విపత్తు ప్రతిస్పందన మరియు పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయి. సన్నద్ధమైన శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఎక్కువగా ఉంది మరియు ఈ జాతీయ లక్ష్యానికి తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉంది.కాబట్టి,మై భారత్,దాని అనుబంధ యువ స్వచ్ఛంద సేవకుల నెట్‌వర్క్‌కు అన్ని ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులకు ముందుకు వచ్చి మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తుంది.ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు మరియు ఈ హోదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేరడానికి ఆహ్వానిస్తున్నది.ఈ స్వచ్ఛంద సేవ యువతలో బలమైన పౌర బాధ్యత మరియు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మకమైన ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు శిక్షణను కూడా వారికి అందిస్తుంది.రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనది మరియు అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుంది: https://mybharat.gov.in. ఆసక్తిగల యువత/ప్రజలందరినీ ఈ జాతీయ లక్ష్యం కోసం సమీకరించాలని యువతకు ఇది ఒక స్పష్టమైన పిలుపు. మరిన్ని వివరాల కోసం, దయచేసి సంప్రదించండి శైలి బెల్లాల్,జిల్లా యువజన అధికారిని,మేరా యువ భారత్ కార్యాలయం,సుభాష్ నగర్ నిజామాబాద్ నందు సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థుల నమోదు శాతాన్ని 100% వచ్చేలా చూడాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మే 13 (నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి):...సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధన విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులు నమోదు పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు . ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమంలో రెగ్యులర్గా అన్ని క్లాసులు తీసుకొని ఇంగ్లీష్ అందరు పిల్లలకుచదవడం,రాయడం,మాట్లాడడం నేర్పించాలని సూచించారు . అదేవిధంగా సాంఘిక శాస్త్రం శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్లానింగ్ గూర్చి కోర్స్ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో జరుగుతున్న మౌలిక ,భాషా ,గణిత సామర్థ్యం అభివృద్ధి, ప్రాథమిక పాఠశాలల ఎమ్మార్పీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈరోజు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో 126ఎస్ జి టి ఆర్పి లకు ఎస్ ఏ, 62 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకుఐఆర్పి లకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు సంగారెడ్డిలో 201 సోషల్ - ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లకు, సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో 126 గణితం స్కూల్ అసిస్టెంట్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో 28 మంది డిఆర్పీలు ,ఏఎంఓ బాలయ్య సిఎంఓ వెంకటేశం కోర్స్ డైరెక్టర్లు విద్యాసాగర్, భాస్కర్, రోజా రాణి పాల్గొన్నారు .

## 10 వ తరగతి ఫలితాలు వచ్చేశాయ్



న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) పదవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. మొదట 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన బోర్డ్ కొన్ని గంటల తర్వాత 10వ తరగతి ఫలితాలను విడుదల చేసింది. ఈ ఏడాది 10వ తరగతిలో మొత్తం ఉత్తీర్ణత శాతం 93.66గా ఉంది. గతేడాది ఉత్తీర్ణత శాతం 93.60తో పోలిస్తే ఇది 0.06శాతం పెరిగింది. బాలికలు 95శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 8.43 శాతం మంది విద్యార్థులు 90శాతం కన్నా ఎక్కువ స్కోర్ సాధించగా , 1.92 శాతం మంది 95శాతం కన్నా ఎక్కువ స్కోర్ సాధించారు. అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. సుమారు 5.96శాతం మంది విద్యార్థులు కంపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. ప్రయాగ్‌రాజ్ ప్రాంతం 91.01 శాతం ఉత్తీర్ణత శాతంతో క్షీణతను ఎదుర్కొంది. గతేడాది 92.72శాతంతో 11వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 15వ స్థానానికి పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించిన పరీక్షలకు సుమారు 42 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 18నుండి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఫలితాల కోసం cbse.gov.in,cbseresults.nic.in,and results.cbse.nic.in.వెబ్‌సైట్‌లను సందర్శించాలి.

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని షోపియాన్‌లో భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఆర్మీ, పారామిలటరీ దళాల భద్రతా సిబ్బంది సుమారు రెండుగంటలుగా ఉగ్రవాదులతో పోరాడారని భద్రతా దళాలు మంగళవారం ప్రకటించాయి. నిఘా వర్గాల సమాచారం మేరకు .. భద్రతాదళాలు కుల్గాం, షోపియాన్‌లో కూంబింగ్ నిర్వహించాయి. కాల్పులు మొదట కుల్గాంలో ప్రారంభమై, షోపియాన్‌లోని అటవీ ప్రాంతాలనికి చేరాయని భద్రతావర్గాలు పేర్కొన్నాయి. ఇది చాలా కీలకమైన సమయమని భద్రతా వర్గాలు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఉగ్రవాద దాడిని ఇప్పుడు యుద్ధ చర్యగా చూస్తామని, కఠిన చర్యలను ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించాయి. లేకపోతే సరిహద్దుల్లో మరో సమస్య తెచ్చిపెట్టుకున్నట్లవుతుంది.

## వరి కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటూ

# పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశం

### దోబీ ఘాట్,తిమ్మాపూర్, ఉప్లూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన.... కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: **(నేటి శుభోదయ):** కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఆర్మూర్ మండల కేంద్రంలోని ధోబీఘాట్,కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు.ధోబీఘాట్ వద్ద గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు.కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్ లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు,హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.సూపర్ అమాన్ రకం ధాన్యం దిగుమతి చేసుకునేందుకు పలువురు మిల్లర్లు విముఖత ప్రదర్శిస్తున్నారని కేంద్రాల నిర్వాహకులు తెలుపగా, మిల్లర్లతో సమావేశమై ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని,ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు.ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని,పంట విక్రయం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్,డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు

### సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం.

### రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ

### సంగారెడ్డి నియోజకవర్గన్నీ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

### టీజి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి




సంగారెడ్డి మే 13(నేటి శుభోదయం శ్రీనాథ్ చారి ప్రతినిధి)...సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభం చేశారు. పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65 ) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు ,కొండాపూర్ మండలంలోని మరే పల్లి నుచి సీత్రంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి రాంరెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బంగ్లాకు విముక్తి - భారత్‌కు మరో పని !

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌కు భారత్ ఓ సారి విముక్తి వచ్చేలా చేసింది. పాకిస్తాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ గా ఏర్పడింది. అలా ఏర్పడటానికి భారత్ .. పాకిస్తాన్ పై ప్రత్యేకంగా యుద్ధం చేసి ఓడించాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్ కు మరోసారి అలాంటి అవసరం వచ్చింది. బంగ్లాదేశ్ ఇప్పుడు నోబెల్ శాంతి బహుమతి పొందిన ఓ అశాంతి నాయకుడి చేతుల్లో ఉంది. ఆయన లేటు వయసులో ప్రజల్ని రెచ్చగొట్టి.. ప్రజా ప్రభుత్వాన్ని తరిమేసి కుర్చీ ఎక్కి కూర్చున్నాడు. ఏ నోబెల్ శాంతి బహుమతి చేయని తప్పుల్ని చేస్తున్నాడు. ప్రభుత్వాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా.. ఇప్పుడు ప్రజా పార్టీలను నిషేధిస్తున్నాడు. షేక్ హసీనాకు చెందిన రాజకీయ పార్టీని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో అసలు ప్రజా ప్రభుత్వమే లేనప్పుడు ఇలా ఓ రాజకీయ పార్టీలను నిషేధించే అధికారం ఉంటుందా.. అవకాశమే ఉండదు. ఉగ్రవాద చట్టాలని చెప్పి.. మరొకటని చెప్పి పార్టీలను నిషేధిస్తున్నాడు. షేక్ హసీనాకు ఆదరణ తగ్గలేదు. ఆమె పార్టీ బలంగా ఉంది. అందుకే నిషేధం విధించారు. విద్యార్థుల్ని రెచ్చగొట్టి బంగ్లాదేశీ నేతగా మారిన యూనస్ ఇప్పుడుతన పదవిని కాపాడుకునేందుకు. చైనాకు సరెండర్ అయ్యారు. చైనా సాయంతో తమ దేశంలో అణచివేతలు కొనసాగించి.. పదవిని సుస్థిరం చేసుకోవాలనుకుంటున్నారు. ఇందు కోసం హసీనాను చంపేందుకు కూడా ఆయన వెనుకాడటం లేదు. అందుకే కేసుల మీద కేసులు పెట్టి.. హసీనాను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చేందుకే కాదు.. పాకిస్తాన్ కు మద్దతుగా యుద్ధం చేస్తాం లాంటి ప్రకటనలు కూడా చేశారు. భారత్ పై తెర వెనుక ఏమైనా కుట్రలు చేశారేమో ఇంకా బయటకు రాలేదు. యూనస్ లాంటి వాళ్లను ఉపేక్షిస్తే భారత్ కు నష్టం జరుగుతుంది. బంగ్లాదేశ్ లో మళ్లీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంలో భారత్ చొరవ తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.

# ప్రశ్నలు మిగిల్చిన విరమణ



భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య గత కొన్ని రోజులుగా సాగుతున్న ఘర్షణకు తెరపడింది. నా సారథ్యంలో లేదా మధ్యవర్తిత్వం(ట్రంప్ ఏదనుకుంటే అది..) లో రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించుకున్నారు. దాన్ని ఇటు భారత్, అటు పాక్ ధృవీకరించాల్సి వచ్చింది. అమెరికా 'పెద్దన్న' పాత్ర సహజంగానే అనుమానాలకు తావిస్తోంది. భారత విదేశాంగ విధానాన్ని, కశ్మీర్ సమస్యను సైతం అమెరికా జోక్యం వేలెత్తిచూపుతోంది. ఇప్పటిదాకా ద్వైపాక్షిక సమస్య అనుకుంటున్న కశ్మీర్ సమస్య నేటి అమెరికా జోక్యంతో అంతర్జాతీయ సమస్యగా మారిందని భావించవచ్చా? పహల్గాం దుశ్చర్యకు పాల్పడిన టెర్రరిస్టులను పాక్ ప్రభుత్వం భారత్‌కు అప్పగిస్తుందా? ఈ మేరకు పాక్ లిఖిత పూర్వకంగా ఒప్పుకుందా? అమెరికా నిజంగానే మధ్యవర్తిత్వం వహించిందా లేదా ఆ దేశం ఆదేశించడం వల్లనే కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందా? అదే జరిగితే, అమెరికా సామ్రాజ్యవాదానికి భారత విదేశాంగ విధానం పూర్తిగా దాసోహమైనట్లే కదా? కాల్పుల విరమణ సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, అమెరికా జోక్యం వల్ల ఈ ప్రశ్నలన్నీ ఉత్పన్నమయ్యాయి. ఈ కాల్పుల విరమణ ఎంతకాలం? పరిధులు ఎమిటి? అనేది ఇప్పటికైతే అస్పష్టమేనని చెప్పవచ్చు. పాకిస్థాన్ పాలకులను కాలనాగులా పెంచిపోషించింది అమెరికానే. ఆనాడు అమెరికా తయారు చేసిన ప్రతి ఆయుధమూ పాక్ అమ్ములపొదిలో అస్త్రమై ఉండింది. ఎప్పుడైనా అమెరికా ఒక మాట చెపితే, పాకిస్థాన్ తూ.చ.తప్పకుండా పాటిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే అమెరికా ఆదేశించిన మరుక్షణమే పాక్ తలూపి, కాల్పుల విరమణకు ఆమోదం తెలిపింది. తాజా ఉదంతంతో భారత్ కూడా పాక్‌కు ఏమాత్రం తీసిపోకుండా, 'పెద్దన్న' కొరడా ఝుళిపించగానే తల ఆడించినట్టుంది. అలీన విధానంతో ప్రశంసలు పొందుతూ గొప్ప దేశంగా అలరారిన భారత ప్రతిష్టను బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టుపెట్టింది. తాజా కాల్పుల విరమణ క్రమంలో భారత వైఖరి, అమెరికా జోక్యంతో ఈ విషయం మరోసారి బట్టబయిలైంది. కశ్మీర్ సమస్య ద్వైపాక్షికమంటూ దశాబ్దాలుగా చెప్పుకుంటున్న భారత్ ఇప్పుడు అమెరికా ఆదేశంతో కాల్పుల విరమణకు ఎలా ఒప్పుకుంది? ఎందుకు ఒప్పుకుంది? కొత్తగా ట్రంప్ మాటల్లో తీయదనమేమైనా గోచరించిందా? ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ టెర్రరిస్టులు దాడి చేసి 26 మంది పౌరులను విచక్షణారహితంగా కాల్చి చంపేశారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైనిక చర్య చేపట్టి, ఉగ్రవాద స్థావరాలుగా అనుమానిస్తున్న కొన్ని ప్రాంతాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదులుగా పరిగణిస్తున్న వందమందిని హతమార్చామని బీరాలు పలుకుతుందే తప్ప అధికారిక ప్రకటనైతే రాలేదు. దీంతో పాకిస్థాన్ కొన్ని చర్యలకు ఉపక్రమించడం భారత్ ప్రతీకార చర్యలను తీవ్రతరం చేసింది. దీంతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆపరేషన్ సిందూర్‌ను గొప్ప విజయంగా గోడీమీడియా అద్భుత కథనాలను వండి వార్చింది. వాస్తవాలు తెలిపిన మీడియాపై ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఏమైనా, ప్రస్తుతానికి యుద్ధం తప్పింది. పిఓకేని ఆక్రమించాలి, పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలంటూ రెచ్చగొట్టిన నోళ్లు మూతబడ్డాయి. జరిగిన అఖిల పక్షం మీటింగ్‌కు యథాప్రకారం ప్రధాని డుమ్మా కొట్టారు. ప్రశ్నలకు 'చక్రవర్తి' అతీతుడు కదా. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపాలన్న డిమాండును ఈ ప్రభుత్వం ఖాతరు చేసేలా లేరు. కాని కీలక ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. ఇరుగుపొరుగుతో ఘర్షణలు ఏదేశానికీ మంచిది కాదు. ఈ విషయంలో పాకిస్థాన్ పాలకులకు బుద్ధిలేకపోయినా మన పాలకులకైనా ఉండాలి కదా! మూడు వేల కి.మీ.లకు పైగా సరిహద్దు ఉన్న దేశంతో పైగా మతం ఆధారంగా ఉగ్రవాదుల్ని ప్రోత్సహిస్తున్న దేశంతో మరింత చాకచక్యంతో వ్యవహరిం చాలి. ఇంతకూ ఈ ప్రతీకార చర్యలో అసలు నిందితులు ఏమయ్యారు? ఇప్పటికీ సమాధానం లేదు. మనదేశ పౌరు లను ఊచకోత కోసిన దుర్మార్గులను భారత సైన్యం కడతేర్చిందా? ఎన్నికల వేళ ఆపరేషన్ సిందూర్ కేవలం 'రక్తసిందూరమేనా?'. అసలు దుండగులను అప్పగిస్తామని పాక్ ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో కనీసం హామీయిచ్చి ఉంటే దేశం సంతోషించేది. అదీ జరగలేదు. ఉగ్రవాద శిబిరాలను పరిపూర్ణంగా మట్టుబెట్టినా సంతోషించేవాళ్లం. అదీ జరగలేదు. కనీసం భారత్, పాక్ అధికారులు కలిసి కూర్చొని చర్చించి, కాల్పుల విరమణకు 'సై' అని చెప్పినా సంతోషించేవాళ్లం. అదీ జరగలేదు. అమెరికా జోక్యం చేసుకొని, రెండు దేశాలను బెదిరిస్తే తప్ప కాల్పుల విరమణ కొలిక్కిరాలేదు.

# సీఎం రేవంత్‌ను కలిసిన నూతన ఆర్టీఐ కమిషనర్లు



**హైదరాబాద్, :** తెలంగాణ ప్రభుత్వం నలుగురు సమాచార కమిషనర్లను నియమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా నియమితులైన కమిషనర్లు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీఐ నూతన కమిషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాస రావు గారు, మొహిసినా పర్వీన్ గారు, దేశాల భూపాల్ గారు, బోరెడ్డి అయోధ్యా రెడ్డి గారు ముఖ్యమంత్రిని కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా, గత కొన్నేళ్లుగా ఆర్టీఐ కమిషనర్ పదవులు ఖాళీగా ఉండటంతో, పౌరులకు సమయానికి సమాచారం లభించడంలో జాప్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా నియామకాలు చేపట్టడం పౌర హక్కుల పరిరక్షణలో కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం నియమితులైన కమిషనర్లు వేర్వేరు రంగాల్లో అనుభవం కలిగి ఉన్నవారు. వారి అనుభవం సమాచార హక్కు అమలులో నాణ్యతను మెరుగు పరచడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ు

# అండమాన్ నికోబార్ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు..




**న్యూఢిల్లీ,:** దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా ముందుకు కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.ు

# జమ్ముకశ్మీర్‌లో 6 రోజుల తర్వాత విమాన సేవలు పునఃప్రారంభం




**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సింధూర్ తదనంతర యుద్ధం లాంటి పరిస్థితి కారణంగా నిలిపివేయబడిన తర్వాత శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమాన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి మూసివేయబడిన తరువాత చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ చర్య పెద్ద ఉపశమనం కలిగించింది. సైనిక చర్యను నిలిపివేయాలని భారతదేశం మరియు పాకిస్తాన్ ఒక అవగాహనకు వచ్చిన మూడు రోజుల తరువాత, సరిహద్దు వెంబడి పరిస్థితి చాలావరకు ప్రశాంతంగా ఉంది, సోమవారం రాత్రి కొన్ని డ్రోన్ వీక్షణలు తప్ప. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒక బలమైన, దృఢమైన ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ పొరుగున ఉన్న పాకిస్తాన్‌తో సంబంధాలలో "కొత్త సాధారణ స్థితి"ని నెలకొల్పిందని పేర్కొన్నారు. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు" అని ఆయన పునరుద్ఘాటించారు. ఏదైనా నిర్దిష్ట రెచ్చగొట్టే చర్యలు లేదా కార్యకలాపాలు జరిగితే బలమైన ప్రతిస్పందన గురించి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. విస్తృతంగా అంతరాయం కలిగించిన విమాన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. అయితే, కొన్ని విమానాలు మరియు విమానాశ్రయాలు పనిచేయడం లేదు.

# తిరుమలలో తగ్గిన రద్దీ..
# సిఫార్సు లేఖల దర్శనాలపై టీటీడీ కీలక నిర్ణయం



**అమరావతి,:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి అనునిత్యం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.. ఇక, సెలవు రోజుల్లో ఆ సంఖ్య మరింత భారీగా ఉంటుంది.. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా.. సిఫార్సు లేఖలపై శ్రీవారి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. అయితే, తిరుమలలో భక్తుల రద్దీ సాదారణంగానే ఉంది.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది టీటీడీ.. మే 15వ తేదీ నుంచి.. అంటే ఎల్లుండి నుంచి సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు పునః ప్రారంభించనున్నట్టు టీటీడీ పేర్కొంది.. దీనిపై సాయంత్రం అధికారికంగా ప్రకటన విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)..

# పార్టీ మార్పుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, :** పార్టీ మార్పుపై వచ్చే ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతానని జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకత్వ భాధ్యలు అప్పగిస్తే స్వాగతిస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తానని క్లారిటీ ఇచ్చారు.

# 'అణు'మాత్రం బెదరం!.. దాయాదికి ప్రధాని మోదీ హెచ్చరిక

### ఉగ్ర భూతంపై ఆపరేషన్ సిందూర్
### ఇకపై మన దేశ అధికారిక విధానమిదే
### పాకిస్తాన్ దుశ్చర్యలన్నింటికీ ఇలాగే బదులిస్తాం



న్యూఢిల్లీ: "ఉగ్రవాద చర్యలకు ఇకపై ఆపరేషన్ సిందూర్‌తోనే బదులిస్తాం. ఇదే భారత ప్రభుత్వ నీతి. ఇదే మన నూతన విధానం" అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. "దాయాది అణు బెదిరింపులకు దిగితే సహించే ప్రసక్తే లేదు. అంతేకాదు, ఉగ్రవాదాన్నీ, దానికి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తున్న పాక్ ప్రభుత్వాన్నీ ఇకనుంచి వేర్వేరుగా చూడబోం. పాక్ చర్యలన్నింటినీ ఇకపై 'సిందూర్' గీటురాయితోనే పరిశీలిస్తాం. మనపై ఎలాంటి దుశ్చర్యకు పాల్పడ్డా 'సిందూర్' తరహాలో ఆ దేశంపై నిర్ణాయక రీతిలో దాడులు చేస్తాం. జన్మలో మర్చిపోలేని రీతిలో గుణపాఠం నేర్పుతాం" అని కుండబద్దలు కొట్టారు. పాక్ 'అణు' ఆటలు మనముందు సాగవని ఆ దేశ సైనిక స్థావరాలపై జరిపిన దాడులతో ప్రపంచానికి ఇప్పటికే నిరూపించామన్నారు. "కశ్మీర్ మంచుకొండల నుంచి రాజస్తాన్ ఎడారుల దాకా పాక్ దాడులన్నింటినీ తిప్పికొట్టాం. కేవలం మన సరిహద్దులపై దాడికి ప్రయత్నించినందుకే దాయాది ఆయువుపట్లను తూట్లు చేశాం. అది గొప్పగా చెప్పుకునే వైమానిక స్థావరాలన్నింటినీ పూర్తిగా నేలమట్టం చేసి కాళ్లబేరానికి తీసుకొచ్చాం. భారత్‌తో యుద్ధానికి దిగిన ప్రతిసారీ పాక్‌ను మట్టి కరిపించాం" అని గుర్తు చేశారు. ఆ విజయ పరంపరలో ఆపరేషన్ సిందూర్‌ను కలికితురాయిగా అభివర్ణించారు. పాక్ ప్రభుత్వం, సైన్యం కలసికట్టుగా దశాబ్దాలుగా పెంచి పోషిస్తున్న ఉగ్రవాద భూతం చివరికి ఆ దేశాన్నే కబళిస్తుందని మోదీ హెచ్చరించారు. "ఆ దేశం మనుగడ సాగించాలంటే ఉగ్రవాదాన్ని దాని గడ్డపై నుంచి కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. దానికి మరో మార్గం లేదు" అంటూ హితవు పలికారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని తొలిసారిగా సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పాక్‌పై మన సైనిక విజయాన్ని దేశంలోని ప్రతి తల్లికి, సోదరికి, కూతురికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...

### సిందూర్... దేశ భావనకు ప్రతిరూపం

"సిందూరం కేవలం పేరు కాదు. సరైన న్యాయానికి అఖండ ప్రతిజ్ఞ. కోట్లాది భారతీయుల భావనలకు ప్రతిరూపం. ఉగ్రవాదం తాలూకు వికృత రూపమే పహల్గాం దాడి! అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి నన్నెంతగానో కలచివేసింది. భార్యాపిల్లల కళ్లముందే ఒక్కొక్కరిని కాల్చి పొట్టన పెట్టుకున్న వికృతత్వాన్ని ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాయి. అందుకు ప్రతీకారం కోసం దేశమంతా ఒక్కటైంది. ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. వారు కలలో కూడా ఊహించని విధంగా పాక్, పీఓకేలోని బహావల్‌పూర్, మురిద్కే తదితర ఉగ్రవాద కేంద్రాలు, శిక్షణ శిబిరాలపై మన సైన్యం విరుచుకుపడి నేలమట్టం చేసింది. అవన్నీ నిజానికి ప్రపంచ ఉగ్రవాద యూనివర్సిటీలు. అమెరికాపై 9/11, లండన్ మెట్రో తదితర దాడులన్నింటికీ అక్కడినుంచే పథకరచన జరిగింది. అలాంటి కేంద్రాలతో పాటు ఉగ్రవాదుల స్థైర్యాన్ని కూడా మన ధ్వంసం చేసింది. దశాబ్దాలుగా పాక్ గడ్డపై బాహాటంగా రొమ్ములు విరుచుకుని సంచరిస్తున్న 100 మందికి పైగా అత్యంత కరడుగట్టిన ఉగ్రవాదులను హతమార్చింది. మన మహిళల నుదుటి సిందూరం తుడిపేస్తే ఏమవుతుందో ప్రతి ఉగ్ర ముఠాకూ తెలిసొచ్చేలా చేశాం. ఉగ్రతండాలనే సమూలంగా తుడిచిపెట్టేశాం.

### కాల్పులకు కేవలం విరామమే

ఉగ్ర కేంద్రాలపై మన దాడితో పాక్ బిక్కచచ్చిపోయింది. మన దాడుల్లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపింది. వాటిలో పాక్ సైనిక ఉన్నతాధికారులు బాహాటంగా పాల్గొన్నారు. పాక్ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉగ్రవాదులు చెలరేగిపోతున్నారనేందుకు ఇది తిరుగులేని రుజువు. తన గడ్డ మీది ఉగ్ర శిబిరాలు తుడిచిపెట్టుకుపోయాయనే నిరాశతో పాక్ దుస్సాహసానికి దిగింది. ఉగ్ర పోరులో మనతో కలిసి రావాల్సింది పోయి మనపైనే దాడులకు తెగబడింది. విచక్షణ కోల్పోయి మన సైనిక స్థావరాలతో పాటు విద్యా సంస్థలు, ప్రార్థనాలయాలు, ఇళ్లను కూడా లక్ష్యం చేసుకుంది. కానీ ఆ ప్రయత్నంలో ఘోరంగా విఫలమైంది. పాక్ డ్రోన్లు, క్షిపణులను మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఎక్కడివక్కడ నేలకూల్చింది. మనం అంతటితో ఆగలేదు. వాళ్లు సరిహద్దులపై దాడి చేస్తే నేరుగా పాక్ గుండెకాయకే గురిపెట్టాం. ప్రధాన నగరాల్లోని వాళ్ల కీలక సైనిక, వైమానిక స్థావరాలన్నింటినీ నేలమట్టం చేశాం. పాక్ సైన్యానికి ఊహించలేనంత నష్టం మిగిల్చాం. ఆ క్రమంలో మన బలగాలు అంతులేని సామర్థ్యాన్ని, సంయమనాన్ని ఏకకాలంలో అద్భుత రీతిలో ప్రదర్శించాయి. మన దేశీయ ఆయుధ వ్యవస్థ తాలూకు పాటవాన్ని పూర్తిస్థాయిలో రుచిచూపాయి. దాంతో బెంబేలెత్తిపోయి దాయాది కాళ్లబేరానికొచ్చింది. ఎలాగోలా పరువు కాపాడుకునే ప్రయత్నాలకు దిగింది. కాపాడండంటూ ప్రపంచ దేశాలను వేడుకుంది. మే 10న మన పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓకు కాల్ చేశారు. "ఇకపై మా గడ్డపై ఎలాంటి ఉగ్రవాద కార్యకలాపాలూ, సైనిక దుస్సాహసాలూ జరగబోవు" అని స్పష్టంగా హామీ ఇచ్చారు. అప్పటికే పాక్ గుండెలపై పుట్టుకొచ్చిన ఉగ్ర తండాలన్నింటినీ మనం నేలమట్టం చేయడమే గాక దాని పీచమణచాం. కనుక వారి అభ్యర్థనపై ఆలోచించాం. అయినా కాల్పులకు కేవలం విరామం మాత్రమే ఇచ్చాం. ఎలాంటి కవ్వింపులకు దిగినా పాక్‌కు మరోసారి బుద్ధి చెప్పేందుకు మన సైన్యం, వైమానిక, నావికా దళాలు, బీఎస్ఎఫ్ సర్వ సన్నద్ధంగా ఉన్నాయి.

### ఐక్యతే మన శక్తి

ఉగ్రవాదాన్ని ఇకముందు ఏమాత్రమూ సహించేది లేదు. మన ఐక్యతే దానికి మరణశాసనం. అదే మన అతిపెద్ద శక్తి. ఇది యుద్ధాల యుగం కాదు. నిజమే. కానీ ఉగ్రవాద యుగం కూడా కాదని ప్రపంచమంతా ఒక్కతాటిపైకి వచ్చి స్పష్టమైన సందేశమివ్వాలి. 21వ శతాబ్దపు అధునాతన యుద్ధ రీతులతో ఉగ్రవాదాన్ని తుదముట్టించాల్సిన సమయం ఆసన్నమైంది. అప్పుడే మెరుగైన సమాజానికి బాటలు పరిచిన వాళ్లమవుతాం."

### పీఓకేను అప్పగించాల్సిందే
### ఏ చర్చలైనా ఆ అంశంపైనే

ఉగ్రవాదంపై భారత వైఖరి సుస్పష్టమని మోదీ చెప్పారు. "ఉగ్రవాదం, వాణిజ్యం, చర్చలు ఏకకాలంలో కొనసాగలేవు. నీళ్లు, రక్తం కలసికట్టుగా పారడం జరగని పని" అని స్పష్టం చేశారు. తద్వారా ఉగ్రవాదానికి పాక్ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసేదాకా ఆ దేశంపై ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు, సింధూ జలాల ఒప్పందం నిలిపివేత తదితర చర్యలు కొనసాగుతాయని చెప్పకనే చెప్పారు. "ఉగ్రవాదాన్ని ఆపాల్సిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగించి తీరాల్సిందే. పాక్‌తో ఏ చర్చలైనా కేవలం ఈ రెండు అంశాలపైనే జరుగుతాయి. పాక్‌తో పాటు ప్రపంచ దేశాలకు కూడా ఈ విషయం స్పష్టం చేస్తున్నా" అంటూ ప్రధాని కుండబద్దలు కొట్టారు.

### శక్తితోనే శాంతి

"నేను బుద్ధపూర్ణిమ. ప్రపంచానికి బుద్ధుడు చూపిన శాంతిమార్గం కూడా శక్తి గుండానే సాగుతుంది" అని మోదీ స్పష్టం చేశారు. 'ప్రతి భారతీయుడూ శాంతియుతంగా జీవించాలి. వికసిత భారత స్వప్నం సాకారం కావాలి. అందుకు భారత్ శక్తిమంతమైన దేశంగా మారడం తప్పనిసరి. ఆ శక్తిని అవసరమైనప్పుడు ప్రదర్శించి చూపాలి. గత కొద్ది రోజులుగా మనం చేసింది సరిగ్గా అదే. ఆ యజ్ఞంలో భాగస్వాములైన సైనిక బలగాలకు, నిఘా వర్గాలకు, శాస్త్రవేత్తలకు అందరికీ ప్రతి భారతీయుని తరఫునా నా సెల్యూట్.

# ఇకనైనా పాక్ కళ్లు తెరిచేనా?



పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడం లో, శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దం పడుతున్నది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఇండియా గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వీడియో సహిత వార్తా కథనాలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధనల రీత్యా ఇంకా పూర్తి సమాచారం బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తుదముట్టించే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమాచారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది. అంతేకాకుండా తొలి వార్తల్లో 26 మంది మరణించినట్టు ప్రకటించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ స్పందన 'తేలుకుట్టిన దొంగల' తరహాలో ఉన్నది. ఆత్మరక్షణ కోసం స్పందించే హక్కుతనకున్నదని, తగిన సమయంలో దానిని ఉపయోగిస్తామని పాక్ ప్రభుత్వం చెప్పడం కేవలం మేకపోతు గాంభీర్యం తప్ప మరోటి కాదు. ఈ దాడుల విపత్తును ఒక రకంగా పాకిస్థాన్ తనంతట తానుగా కొనితెచ్చుకున్నదే. మతోన్మాద ఉగ్రమూకలను పెంచి పోషించి, భారత్‌పై పాక్ మొదలుపెట్టిన పరోక్ష యుద్ధం ఇప్పుడు తుది ఘట్టానికి చేరుకున్నది. ఇకనైనా తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పని సమయం వచ్చింది. భారత్ రక్తమోడుతుంటే రాక్షసానందం పొందిన పాక్ సైనిక నాయకత్వం పరిహారం చెల్లించుకునే రోజు రానే వచ్చింది. ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషించినందుకు పాక్ అంతర్జాతీయంగా ఏకాకి అయింది. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు రెండు రోజుల కిందట జరిగిన ఐక్యరాజ్య భద్రతా మండలి సమావేశం కూడా పాకిస్తాన్‌ను ఘాటుగా చివాట్లు పెట్టింది. అందుకే ఈ విషయంలో ఎలాంటి తీర్మానం చేయకుండానే ముగిసింది. పైగా కశ్మీర్ సమస్యను లేవనెత్తేందుకు పాక్ జరిపిన ప్రయత్నాలు పేలవంగా తేలిపోవడమూ కూడా పొరుగు దేశ వైఫల్యాన్ని సూచిస్తున్నది. ఉగ్రవాదం అనే విషపు మొక్కను తన పెరడులో పెంచి పోషించిన పాకిస్తాన్ ప్రపంచం ముందు తలదించుకుని దోషిగా నిలబడింది. పహల్గాంలో అమానుషమైన రీతిలో అమాయకులను చంపిన దుర్మార్గులు పాక్‌లోని తమ సూత్రధారులతో ఎప్పటికప్పుడు రహస్య సంప్రదింపులు జరిపినట్టు రుజువులు కూడా దొరికాయని భారత విదేశాంగ శాఖ తాజాగా ధ్రువీకరించింది. భారత్ జరిపిన దాడులకు ఇంతకన్నా బలమైన హేతువు ఇంకేం కావాలి? ఇకనైనా పాక్ పశ్చాత్తాపం ప్రకటించి తన తప్పులు సరిదిద్దుకోవాలి లేదా ఫలితాలు మరింత దారుణంగా ఉంటాయి.

# ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారు



జెనీవా: ఎడాపెడా టారిఫ్‌లు విధించుకుంటూ వాణిజ్యయుద్ధాన్ని మొదలెట్టిన అమెరికా, చైనా ఎట్టకేలకు శాంతించాయి. పరస్పర వాణిజ్య ప్రయోజనాలే పరమావధిగా సమష్టిగా సంధికి ఆమోదముద్ర వేశాయి. ఇందులోభాగంగా సోమవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగర వేదికగా వాణిజ్య ఒప్పందాన్ని కుదర్చుకుని టారిఫ్ రణానికి ముగింపు పలికినట్లు సంయుక్త ప్రకటనలో వెల్లడించాయి. చైనా ఉత్పత్తులపై 145 శాతం టారిఫ్ విధిస్తామని ట్రంప్ సర్కార్, అందుకు దీటుగా అమెరికా ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్ వసూలుచేస్తామని జిన్‌పింగ్ ప్రభుత్వం గతంలో ప్రకటించడం తెల్సిందే. సోమవారం కుదిరిన తాజా వాణిజ్య ఒప్పందంతో ఈ టారిఫ్‌లు భారీగా దిగిరానున్నాయి. ఒప్పందం మేరకు ఇకపై చైనా ఉత్పత్తులపై అమెరికా 30 శాతం టారిఫ్‌లు విధించనుంది. అమెరికా ఉత్పత్తులపై చైనా కేవలం 10 శాతం టారిఫ్‌లు విధించనుంది.

### తొలుత 3 నెలలపాటు అమలు

తొలుత 90 రోజులపాటు ఈ టారిఫ్‌లనే అమలుచేసి, సమీక్ష జరిపి అందుకు అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకోనున్నారు. జెనీవాలో ఈ మేరకు అమెరికా, చైనా తరఫున అత్యున్నత స్థాయి అధికారులు మంతనాల జరిపి ట్రేడ్ డీల్‌ను ఖరారుచేశారు. ఐక్యరాజ్యసమితిలో స్విస్ రాయబారి అధికారిక నివాసంలో జరిగిన ఈ చర్చల్లో అమెరికా తరఫున అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్, వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి జేమ్సన్ గ్రీర్ పాల్గొన్నారు. ఆర్థిక, వాణిజ్యం సంబంధాలపై ఇకమీదటా ద్వైపాక్షిక చర్చలు కొనసాగుతాయని స్కాట్‌బెసెంట్ అన్నారు. " ఇరువైపులా పెరిగిన అత్యధిక టారిఫ్‌లతో వాణిజ్యం ఒక్కసారిగా స్తంభించిపోయింది. చైనాతో వాణిజ్యబంధం బలోపేతానికే కృషిచేస్తున్నాం. అందుకే పెంచిన టారిఫ్‌లను మళ్లీ తగ్గిస్తున్నాం. సమతుల వాణిజ్యం కోరుకుంటున్నాం. ఈ తరహా వాణిజ్యాన్ని సాకారాంచేస్తాం" అని బెసెంట్ వ్యాఖ్యానించారు. తర్వాత చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది. " ఇరువైపులా 91 శాతం టారిఫ్ తగ్గించుకున్నాం. మేం మరో 90 రోజులకోసం మరో 24 శాతం తగ్గించాం. దీంతో అమెరికాపై మా టారిఫ్ 10 శాతానికి దిగొచ్చింది. ఏప్రిల్ రెండో తేదీన అమెరికా టారిఫ్‌లు పెంచాక మేం తీసుకున్న ప్రతీకార నిర్ణయాలనూ ఉపసంహరించుకుంటున్నాం" అని చైనా ఆ ప్రకటనలో పేర్కొంది. అయితే 90 రోజులపాటు ఈ రేట్లనే కొనసాగించి తర్వాత సమీక్ష జరపనున్నారు. దీనిపై కొందరు అంతర్జాతీయ ఆర్థికవేత్తలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. " ఇది తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం లాంటిదే. 90 రోజుల తర్వాత ఏం యమ్స్ వ్యాజరుగుతుందో చూద్దాం" అని క్యాపిటల్ ఎకనమిక్స్‌లో చీఫ్ ఆసియా ఎకానమిస్ట్ మార్క్ విలిఖ్యానించారు. " 90 రోజుల తర్వాత ఏం జరుగుతుందనే ఇక్కడ అసలు ప్రశ్న" అని చైనాలో యురోపియన్ యూనియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జేన్స్ ఎస్కిలెండ్ అన్నారు. సింథటిక్ డ్రగ్ అయిన ఫెంటానిల్‌ను తమ దేశంలోకి చైనా పోటెత్తిస్తోందంటూ ట్రంప్ సర్కార్ తొలుత టారిఫ్‌ల పెంపు జెండా ఎగరేయడం తెల్సిందే.

# ఇంజినీరింగ్ ఎగుమతుల జోరు






కోల్‌కతా: జనవరి నెలలో ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 7 శాతం పెరిగి 9.42 బిలియన్ డాలర్లుగా (రూ.82వేల కోట్లు) ఉన్నట్టు 'ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి' (ఈఈపీసీ) ప్రకటించింది. ముఖ్యంగా అమెరికాకు 18 శాతం అధికంగా 1.62 బిలియన్ డాలర్ల (రూ.14వేల కోట్లు) విలువైన ఇంజినీరింగ్ ఎగుమతులు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో మొత్తం ఇంజినీరింగ్ ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 10 శాతం ఎగసి 97 బిలియన్ డాలర్లకు (రూ.8.43 లక్షల కోట్లు) చేరినట్టు ఈఈపీసీ వెల్లడించింది. ఈ కాలంలో యూఎస్‌కు ఇంజినీరింగ్ ఎగుమతులు 9 శాతం పెరిగి 15.60 బిలియన్ డాలర్లుగా (రూ.1.37 లక్షల కోట్లు) ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా యూఏఈకి ఎగుమతుల్లో పటిష్ట వృద్ధి నమోదైంది. జనవరిలో 56 శాతం పెరిగి 610 మిలియన్ డాలర్లుకు చేరగా.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్యకాలంలో చూసినా 45 శాతం ఎగసి 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఈఈపీసీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జర్మనీ, మెక్సికో, టర్కీ, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, జపాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు జనవరి నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు పెరిగాయి. అదే సమయంలో యూకే, సౌదీ అరేబియా, మలేషియా, చైనా, ఇటలీ, స్పెయిన్‌లకు తగ్గాయి. జనవరి నెలకు దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో ఇంజినీరింగ్ ఉత్పత్తుల వాటా 25.86 శాతంగా ఉంది.

సవాళ్ల మధ్య రాణించిన ఎగుమతులు..

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకుతోడు వాణిజ్య రక్షణాత్మక ధోరణులు కొనసాగుతున్న తరుణంలోనూ దేశ ఇంజినీరింగ్ రంగం ఎగుమతుల పరంగా బలమైన వృద్ధిని చూపించినట్టు ఈఈపీసీ పేర్కొంది. అయితే, అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో వస్తున్న మార్పులు దేశ వ్యాపార సంస్థలపై అసాధారణ స్థాయిలో ఒత్తిళ్లను పెంచే ప్రమాదం లేకపోలేదని ఈఈపీసీ ఇండియా ఛైర్మన్ పంకజ్ చద్దా పేర్కొన్నారు. కార్మిక శాఖ పరిధిలో పనిచేసే ఈఈపీసీ ఇండియా.. ఎగుమతులను సులభతరం చేయడంతోపాటు, ఎంఎస్‌ఎంఈలు ప్రమాణాలను పెంచుకోవడానికి, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో అనుసంధానం కావడానికి సేవలు అందిస్తుంటుంది. యూఎస్ తాజా టారిఫ్‌లు రానున్న రోజుల్లో ఎగుమతిదారులు ఎదుర్కోనున్న సవాళ్లను తెలియజేస్తున్నట్టు ఈఈపీసీ ఛైర్మన్ చద్దా పేర్కొన్నారు. ఎగుమతిదారులు పోటీతత్వాన్ని కొనసాగించేందుకు రుణ సాయం, టెక్నాలజీ పరంగా ప్రభుత్వం నుంచి మద్దతు కొనసాగాల్సి ఉందన్నారు.

# ఈ ఏడాదే భారత్‌లోకి చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ



స్వీడిష్ లగ్జరీ కార్ల దిగ్గజం వోల్వో తమ చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈఎక్స్30ని ఈ ఏడాదే భారత మార్కెట్లో ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేశీయంగా ఏటా ఒక ఎలక్ట్రిక్ కారును ప్రవేశపెట్టాలనే వ్యూహానికి అనుగుణంగా దీన్ని తీసుకురానున్నట్లు సంస్థ ఎండీ జ్యోతి మల్హోత్రా తెలిపారు. మిగతా కార్లలాగానే ఈ వాహనాన్ని బెంగళూరు ప్లాంటులో అసెంబుల్ చేసి విక్రయించాలని భావిస్తున్నామని, ప్రస్తుతం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఓ కొత్త సెగ్మెంట్ సృష్టించడం ద్వారా ఇది దేశీయంగా ఈవీల వినియోగం మరింతగా పెరిగేందుకు ఉపయోగపడగలదని మల్హోత్రా చెప్పారు. గతేడాది తాము భారత్‌లో విక్రయించిన ప్రతి నాలుగు కార్లలో ఒకటి ఎలక్ట్రిక్‌దని ఆయన వివరించారు. ఈ విభాగంలో ఎక్స్‌సీ40, సీ40 అని తమకు రెండే కార్లు ఉన్నప్పటికీ వీటి అమ్మకాలు తమ మొత్తం కార్ల విక్రయాల్లో దాదాపు పాతిక శాతానికి చేరినట్లు మల్హోత్రా చెప్పారు. ప్రస్తుతం మాస్ మార్కెట్ విభాగంలో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం రెండు శాతంగానే ఉన్నప్పటికీ లగ్జరీ సెగ్మెంట్లో 6-7 శాతంగా ఉన్నట్లు వివరించారు. 2030 నాటికి అంతర్జాతీయంగా 90-100 శాతం ఆదాయాలను ఎలక్ట్రిక్ కార్ల నుంచే ఆర్జించాలనే లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం..ఇది 427 హెచ్‌పీ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కేవలం 3.6 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. %జుశ%30 రెండు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. 51 కిలోవాట్ల లిథియం-ఐరన్-ఫాస్ఫేట్ (ఎల్‌ఎఫ్‌పీ) బ్యాటరీ, 69 కిలోవాట్ల నికెల్-మాంగనీస్-కోబాల్ట్ (ఎన్‌ఎంసీ) బ్యాటరీలో వస్తుంది. గరిష్టంగా అధిక సామర్థ్యం ఉన్న బ్యాటరీ వేరియంట్ ఒకసారి ఛార్జ్ చేస్తే 474 కి.మీ వరకు ప్రయాణిస్తుంది.



# కార్మిక శక్తిలో 70 శాతం మహిళలే



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధిస్తాం

## కేంద్ర కార్మిక శాఖ సెక్రటరీ సుమిత

న్యూఢిల్లీ: 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా ద ా ( ఎ ా ప్రకటించారు. అప్పటికి శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని 70 శాతానికి పెంచనున్నట్టు చెప్పారు. సేవల రంగంలో మహిళల ప్రాతినిధ్యంపై సీఐఐ నిర్వహించిన సదస్సులో భాగంగా ఆమె మాట్లాడారు.కొన్ని రంగాల్లో మహిళలు మరింత పెద్ద ఎత్తున పాలుపంచుకునేందుకు గొప్ప అవకాశాలున్నట్టు చెప్పారు. జాతీయ విద్యా విధానం కింద మహిళల విద్యార్హతల పెంపుపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని స్టార్టప్‌లు, సంస్థలకు వెంచర్ క్యాపిటల్ మద్దతుకు పిలుపునిచ్చారు. "మహిళా వ్యాపారవేత్తలకు వెంచర్ క్యాపిటల్ మద్దతు ఎంతో కీలకం. వారు నాయకులుగా మారేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు మార్గదర్శకం అవసరం"అని సుమిత దావ్రా పేర్కొన్నారు.

వివక్ష ..

శ్రామికశక్తిలో మరింత మంది మహిళలు భాగస్వాములు కాకుండా వివక్ష వారిని అడ్డుకుంటున్నట్టు సుమితా దావ్రా పేర్కొన్నారు. వేతనం, నాయకత్వ బాధ్యతల్లో, ఉద్యోగ భద్రతలో అసమానతలు ఉన్నట్టు చెప్పారు. అయితే గడిచిన ఆరేళ్లలో ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల పాత్ర పెరిగినట్టు చెప్పారు. అలాగే, విద్యావంతులైన మహిళలు ఉద్యోగాల్లో చేరడంలో, స్థిరమైన ఆర్జనలోనూ పురోగతి ఉన్నట్టు వివరించారు. "టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాలతోపాటు తయారీలోనూ మహిళలు రాణిస్తుండడాన్ని చూస్తున్నాం. మహిళలకు సంబంధించి వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) గత ఆరేళ్లలో రెట్టింపైనట్టు డేటా తెలియజేస్తోంది"అని సుమితా దావ్రా చెప్పారు.

హిందుస్థాన్ జింక్‌లో 30 శాతం మహిళలే

2030 నాటికి తమ కంపెనీ ఉద్యోగుల్లో 30 శాతం మహిళలే ఉండాలన్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఉన్నట్టు వేదాంత గ్రూప్ కంపెనీ హిందుస్థాన్ జింక్ (హెచ్‌జెడ్‌ఎల్) ప్రకటించింది. ప్రస్తుతం హిందుస్థాన్ జింక్ ఉద్యోగుల్లో మహిళలు 25% ఉన్నారు.




# సంపన్న భారతం!

## 2024లో 6 శాతం పెరిగిన మిలియనీర్లుబీ 85,698కి చేరిక

## 191 మంది బిలియనీర్లు

## నైట్ ఫ్రాంక్ 'వెల్త్ రిపోర్ట్ 2025'లో వెల్లడి



న్యూఢిల్లీ: సంపద సృష్టి దన్నుతో దేశీయంగా కుబేరుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.2024లో 10 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న వ్యక్తుల (హెచ్‌ఎన్‌డబ్ల్యూఐ) సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. 2028 నాటికి ఇది 93,753కి చేరుతుందని అంచనా. ఇక అపర కుబేరుల్లాంటి బిలియనీర్ల సంఖ్య మరో 26 పెరిగి 191కి చేరింది. 2019లో బిలియనీర్ల సంఖ్య 7గా ఉండేది.

నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025'లో ఈ అంశాలు వెల్లడయ్యాయి. హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల జనాభా పెరుగు తుండటమనేది దీర్ఘకాలికంగా పటిష్టమైన ఆర్థిక వృద్ధి, పెట్టుబడులకు అవకాశాలు పెరుగు తుండటం, లగ్జరీ మార్కెట్ విస్త రిస్తుండటం తదితర అంశాలను సూచిస్తోందని నివేదిక పేర్కొంది. భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద సుమారు 950 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ఈ విషయంలో అమెరికా (5.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అమెరికా (9,05,413 మంది) అగ్రస్థానంలో, చైనా (4,71,634 మంది), జపాన్ (1,22,119 మంది) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా చూస్తే 3.7 శాతం మంది హెచ్‌ఎన్‌డబ్ల్యూఐలు భారత్‌లో ఉన్నారు. 'ఎంట్రప్రెన్యూర్‌షిప్, కొత్త పరిశ్రమల దన్నుతో భారత్‌లో హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల సంఖ్య అసాధారణంగా వృద్ధి చెందుతోంది. దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను, ఆర్థికంగా ఒడిదుడుకులను తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యాలను దేశీయంగా పెరుగుతున్న సంపద సూచిస్తోంది' అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ శిశిర్ బైజల్ తెలిపారు.

### హ్యాండ్‌బ్యాగ్‌లపై మక్కువ ..

రియల్ ఎస్టేట్ నుంచి గ్లోబల్ ఈక్విటీల వరకు సంపన్నుల పెట్టుబడుల ధోరణులు కూడా మారుతున్నాయి. ఇందుకు సంబంధించిన నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ (కేఎఫ్‌ఎల్‌ఐఐ) ప్రకారం గతేడాది అయిదు సాధనాలకు మాత్రమే డిమాండ్ నెలకొంది. అభిరుచులను బట్టి సంపన్నులు పెట్టుబడులు పెట్టే 10 సాధనాలను (లగ్జరీ కలెక్టబుల్స్) ఈ సూచీ మదింపు చేస్తుంది. దీని ప్రకారం లగ్జరీ హ్యాండ్ బ్యాగ్‌ల ధరలు 2.8 శాతం పెరగ్గా, ఆభరణాలు 2.3 శాతం, నాణేలు 2.1 శాతం, వాచీలు 1.7 శాతం, క్లాసిక్ కార్లు 1.2 శాతం పెరిగాయి. లగ్జరీ పెట్టుబడి సాధనంగా ఉండే ఆర్ట్ ధరలు అత్యధికంగా 18.3 శాతం పడిపోయాయి.

2023లో రెండంకెల స్థాయిలో వృద్ధి చెందిన ఈ విభాగంలో ధరలు, ప్రస్తుతం కోవిడ్-19 సంక్షోభ స్థాయి కన్నా దిగువకు తగ్గిపోయాయి. ఇక వైన్ రేట్లు 9.1 శాతం, ఫర్నిచర్ ధరలు 2.8 శాతం, రంగుల డైమండ్లు 2.2 శాతం తగ్గాయి. అరుదైన విస్కీ రేట్లు 9 శాతం క్షీణించాయి. 2022 వేసవి నాటి గరిష్ట స్థాయి నుంచి 19.3 శాతం పడిపోయాయి. లగ్జరీ కలెక్టబుల్స్ దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులు అందించినట్లు నైట్ ఫ్రాంక్ గ్లోబల్ హెడ్ (రీసెర్చ్) లియామ్ బెయిలీ తెలిపారు. 'వీటిలో 2005లో 1 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి ఉంటే, కేఎఫ్‌ఎల్‌ఐఐ ప్రకారం వాటి విలువ ప్రస్తుతం 5.4 మిలియన్ డాలర్లుగా ఉండేది. అదే మొత్తాన్ని ఎస్‌అండ్‌పీ 500లో ఇన్వెస్ట్ చేసి ఉంటే 5 మిలియన్ డాలర్లే అయ్యేది' అని పేర్కొన్నారు.

### దేశీయంగా

లగ్జరీ ఇళ్లలో ఢిల్లీ టాప్.. లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్‌లో ఢిల్లీ, బెంగళూరులో రేట్లు గణనీయంగా పెరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రైమ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇండెక్స్ (పీఐఆర్ఐ) 2023తో పోలిస్తే 2024లో 3.6 శాతం పెరిగింది. దీని ప్రకారం విలాసవంతమైన నివాస గృహాల ధరలు 6.7 శాతం పెరగడంతో అంతర్జాతీయంగా టాప్ 100 నగరాల్లో ఢిల్లీ 37వ స్థానం నుంచి 18వ స్థానానికి ఎగబాకింది. బెంగళూరు 59వ ర్యాంకు నుంచి 40వ ర్యాంకుకు పెరగ్గా, ముంబై మాత్రం 13 ర్యాంకులు తగ్గి 21 స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయ స్థాయిలో 18.4 శాతం రేట్ల వృద్ధితో సియోల్ అగ్రస్థానంలోనూ, మనీలా (17.9 శాతం), దుబాయ్ (16.9 శాతం) వరుసగా రెండు, మూడు స్థానాల్లోనూ ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, లగ్జరీ ప్రాపర్టీలకు డిమాండ్ దన్నుతో హై-ఎండ్ రియల్ ఎస్టేట్ విభాగంలో ఈ నగరాలు ఆకర్షణీయంగా మారడాన్ని తాజా ర్యాంకులు సూచిస్తున్నట్లు బైజల్ తెలిపారు.



# మైక్రోసాఫ్ట్ డౌన్..

## ఇమెయిల్, యాప్ లు వాడే వాళ్లకు తీవ్ర ఇబ్బందులు



: మైక్రోసాఫ్ట్ మరోసారి డౌన్ అయింది. దీని కారణంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు తీవ్రసమస్యలను ఎదుర్కొంటున్నారు. దాదాపు ఏడు నెలల క్రితం గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ అంతరాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఈసారి కంపెనీ మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్, మైక్రోసాఫ్ట్ 365, ఇతర సర్వీసులలో అంతరాయం సమస్య వేలాది మంది వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసింది. మైక్రోసాఫ్ట్ పని చేయక పోవడంతో వినియోగదారులు ఇమెయిల్ అకౌంట్లలోకి లాగిన్ అవ్వడంలో.. మైక్రోసాఫ్ట్ యాప్‌లను ప్రాసెస్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. 37,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ ను ఉపయో గించలేకపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. అయితే 24 000 మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ 365 సర్వీసును ఉపయోగిం చలేక పోతున్నామని ఫిర్యాదులు చేశారు. ఇది మాత్రమే కాదు, కొంతమంది మైక్రోసాఫ్ట్ టీమ్స్ ను యాక్సెస్ చేయడంలో కూడా సమ స్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం కారణంగా, చికాగో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్‌లలో నివసించే వినియోగదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అంతరాయం తర్వాత వినియోగదారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో కంపెనీకి ఫిర్యాదు చేయడం మొదలు పెట్టారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులకు కంపెనీ స్పందించింది. ఈ అంత రాయం సమస్య త్వరలో పరిష్క రించబడుతుందని వినియోగదారులకు హామీ ఇచ్చింది. వినియోగదారుల ఫిర్యా దులు పేరుకుపోవడంతో.. ఆ కంపెనీ అంతరాయానికి కారణాన్ని గుర్తించామని పేర్కొ ంటూ మరొక పోస్ట్ చేసింది. సమ స్యకు కారణమైన కోడ్‌ను తీసివేశామని.. తమ టెక్నికల్ టీం ఇప్పుడు రికవరీ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని తెలిపింది. చాలా సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని కంపెనీ ధృవీకరించింది.

### జూలై 2024లో ఏం జరిగింది?

గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో సమస్య కారణంగా ప్రపంచ వ్యవస్థ నిలిచిపోయింది. దీని కారణంగా భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో కూడా కంపెనీల సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా విని యోగదారు లు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చి ంది. కంపెనీలు విమా నాలను రద్దు చేయా ల్సి వచ్చింది. దీంతో విమా నయాన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇది మాత్ర మే కాదు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సర్వర్ కూడా పనిచేయడం ఆగి పోయింది. ఐటి రంగం కూడా కుప్పకూలింది.

# బన్నీ అట్లీ.. త్రివిక్రమ్ కు కూడా లాభమే..



పుష్ప 2తో బన్నీ కెరీర్ లో తిరుగులేని విజయాన్ని అందుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా రూ. 1800 కోట్ల గ్రాస్ వసూళ్లతో ఇండియన్ సినిమా హిస్టరీలోనే గొప్ప విజయాల్లో ఒకటిగా నిలిచింది. అలాంటి హైప్ ఉన్న సమయంలోనే బన్నీ తదుపరి ప్రాజెక్టు లపై అంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో తమిళ మాస్ డైరెక్టర్ అట్లీతో బన్నీ చేస్తున్న సినిమా పాన్ వరల్డ్ స్థాయిలో ఉంటుందని ఇప్పటికే నిర్మాతలు క్లారిటీ ఇచ్చారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ఇప్పటికే ముంబైలో పూజా కార్యక్రమాలు పూర్త య్యాయి. అట్లీ - బన్నీ కాంబినేషన్ మీద ప్రేక్షకు ల్లోనే కాదు, ఇండస్ట్రీలో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ గత సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాలు సాధించినవే. 'జవాన్'తో బాలీవుడ్ లో కొత్త రికార్డులు సృష్టించిన ఆయన, ఇప్పుడు బన్నీని అంతకుమించి రేంజ్ లో ప్రెజెంట్ చేయాలనే ఆలోచనలో ఉన్నాడు. అట్లీ బన్నీకి కథ వివరించేటప్పుడే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.1500 కోట్లకు పైగా గ్రాస్ సాధించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో బన్నీ కూడా పూర్తి స్థాయిలో టైమ్ కేటాయించేందుకు సిద్ధమయ్యాడు. ఇది వాస్తవానికి త్రివిక్రమ్ ప్రాజెక్ట్ కు వచ్చిన బ్రేక్. బన్నీ మొదటగా త్రివిక్రమ్ సినిమా చేయాలనే ప్లాన్ లో ఉన్నాడు. కథ కూడా ఓకే అయ్యింది. కానీ అట్లీ విజన్ చూసిన తరువాత బన్నీ యూ టర్న్ తీసుకున్నాడు. మొదట 8 నెలల్లో పూర్తయ్యే ప్రాజెక్ట్ అనుకున్నా, ఇప్పుడు ఏడాది నుంచి రెండేళ్ళ వరకూ టైమ్ పట్టేలా ప్లాన్ మారింది. హై టెక్నికల్ విజువల్స్, గ్రాఫిక్స్ కావడంతో ఈ సినిమా పాన్ వరల్డ్ స్కేల్ లో తెరకెక్కనుంది. ఈ పరిణామాల వలన త్రివిక్రమ్ సినిమాను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే ఇది త్రివిక్రమ్ కు కూడా లాభమే అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే బన్నీ అట్లీ సినిమా తర్వాత ఇంకొక రేంజ్ లో క్రేజ్ పెరుగుతుంది. అప్పుడు త్రివిక్రమ్ బన్నీ కాంబోకి మార్కెట్ మరింత భారీగా మారుతుంది. ఈ గ్యాప్ లో త్రివిక్రమ్ మరో హీరోతో ప్రాజెక్ట్ చేయవచ్చు. అదే సమయంలో బన్నీ కోసం రాసిన కథను ఇంకా మెరుగ్గా మలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బన్నీ ప్రాజెక్టులపై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఒకవైపు బన్నీ మేకోవర్, మరోవైపు అట్లీ మాస్ టచ్.. ఈ రెండూ కలిస్తే పాన్ వరల్డ్ మార్కెట్ లో బన్నీ బ్రాండ్ ఇంకొక లెవెల్ కు వెళ్లే ఛాన్స్ ఉంది. ఈ సినిమా ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు టెక్నీషియన్స్ హాలీవుడ్ స్థాయిలో సినిమా వస్తుందని చెప్పడం విశేషం. బన్నీ అట్లీ కాంబో ఎంత క్లిక్ అవుతుందో చూడాల్సి ఉంది కానీ, త్రివిక్రమ్ మాత్రం ఈ గ్యాప్ ను మంచి అవకాశంగా మార్చుకుంటే వచ్చే సినిమా భారీగా హిట్టవ్వడం ఖాయం.

# Cinema

# పవన్ కోసం హాలీవుడ్ స్టార్ ని దించేస్తున్నారు!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మరో క్రేజీ గ్యాంగ్ స్టర్ యాక్షన్ థ్రిల్లర్ - ఓజీ - . సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ మూవీ షూటింగ్ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ కళ్యాణ్ ఏపీ రాజకీ యాల్లో బిజీగా ఉండటం, ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తుండటంతో ఆయనకు ఖాళీ టైమ్ లభించడం లేదు. దీంతో అంగీకరించిన సినిమాల షూటింగ్లు నిరవధికంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇదే కారణం వల్ల షూటింగ్ వాయిదా పడుతూ వస్తున్న - హరి హర వీరమల్లు - షూటింగ్ మళ్లీ మొదలు కావడం తెలిసిందే. ఇదే తరహాలో సుజీత్ తెరకెక్కిస్తున్న - ఓజీ - షూటింగ్ కూడా తిరిగి ప్రారంభం కాబోతోంది. ఇందులో పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ క్యారెక్టర్ లో గ్యాంగ్ స్టర్ గా కనిపించ బోతున్నారు. ఈ మూవీ ప్రకటించిన దగ్గరి నుంచి అటు ప్రేక్షకుల్లోనూ, ఇటు అభిమానుల్లోనూ ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే చాలా రోజులుగా ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఆగిపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇక ఈ ప్రాజెక్ట్ ఆగినట్టేనా అని ఫీలయ్యారు. అయితే వారి ఎదురుచూపులకు తెరదించుతూ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. - మళ్లీ మొదలైంది.

ఈ సారి ముగిద్దాం - అంటూ త్వరలోనే షూటింగ్ పూర్తి చేస్తామని హింట్ ఇచ్చారు. దీంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీకి సంబంధించిన కీలక అప్ డేట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఓ హాలీవుడ్ స్టార్ ఈ మూవీలో భాగం కాబోతున్నారు. కిల్ బిల్, గాడ్జిల్లా ఫైనల్ వార్స్ వంటి సినిమాల్లో నటించిన జపాన్ నటుడు కజుకి కిటమురా - ఓజీ - లో నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఓ కీలక పాత్రలో కజుకి కిటమురా కనిపించనున్నారని ఇన్ సైడ్ టాక్. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇమ్రాన్ హష్మీ, శ్రియారెడ్డి, ప్రకాష్ రాజ్, అభిమన్యు సింగ్ కీలక పాత్రల్లో హష్మీ, నటిస్తున్నారు. వీరికి తోడు జపానీస్ నటుడు కజుకి కిటమురా కూడా ఈ ప్రాజెక్ట్ లో చేరడంతో ఓజీ పై క్రేజ్ మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఓటీటీ రైట్స్ ని భారీ మొత్తానికి నెట్ ఫ్లిక్స్ దక్కించుకున్న

ఈ మూవీని పాన్ ఇండియా వైడ్ గా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# నో పబ్లిసిటీ ఆ లెక్కలేంటీ లాలిటన్?



ఒక సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నా, దాన్ని వారు ఆదరించాలన్నా ప్రధానంగా పబ్లిసిటీ కీ రోల్ పోషిస్తుంటుంది. దీని కోసం భారీ చిత్రాల నిర్మాతలతో పాటు చిన్న సినిమాల మేకర్స్ కూడా పబ్లిసిటీకి భారీ ప్రాధాన్యతనిచ్చి భారీగా ఖర్చు చేస్తుంటారు. ఫలితంగా సినిమా ప్రేక్షకులకు అనుకున్న స్థాయిలో రీచ్ అయి సినిమా ఆశించిన విధంగా వసూళ్లని రాబడుతూ ఉంటుంది. అయితే మలయాళ సూపర్ స్టార్, ఆయనతో సినిమాలు చేస్తున్న వారు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయనే మోహన్ లాల్. విభిన్నమైన క్రైమ్ థ్రిల్లర్స్, యాక్షన్ ఎంటర్ టైనర్స్, ఫ్యామిలీ మూవీస్ తో మలయాళ సూపర్ స్టార్ గా తిరుగులేని గుర్తింపుని సొంతం చేసుకున్న మోహన్ లాల్ ఇటీవల రెండు సినిమాలు చేశారు. ఒకటి భారీ బడ్జెట్ తో నిర్మించిన - ఎంపురాన్ 2 - . మరొకటి నూతన నిర్మాణ సంస్థ నిర్మించిన - తుడరుమ్ -%. ఇక ఇందులో - ఎంపురాన్ 2 - ని రూ.150 కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్మిస్తే, - తుడరుమ్ - %కేవలం 28 కోట్లతో నిర్మించారు. ఈ రెండు ఇటీవల విడుదలై మలయాళంతో పాటు తెలుగులోనూ భారీ విజయాల్ని సొంతం చేసుకున్నాయి. అయితే %-%ఎంపురాన్ 2 - కోసం భారీ స్థాయిలో పబ్లిసిటీ చేశారు. ఇందు కోసం భారీగా ఖర్చు చేశారు. ఫలితంగా ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. మలయాళ ఇండస్ట్రీలో ఈ స్థాయి వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచి మోహన్ లాల్ కెరీర్ లోనే అత్యధికవసూళ్లని రాబట్టిన సినిమాగా సరికొత్త రికార్డుని సొంతం చేసుకుంది. దీనికి భిన్నంగా విడుదలైన మూవీ - తుడరుమ్-%. దీనికి - ఎంపురాన్ 2 - తరహాలో మేకర్స్ ఎలాంటి పబ్లిసిటీ చేయలేదు. మోహన్ లాల్ కేవలం రెండు మూడు ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇచ్చారు అంతే. కేవలం మౌత్ టాక్ తో ఈ సినిమా ఎవరూ ఊహించని మ్యాజిక్ ఫిగర్ ని చేరుకుని ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్ ని సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. ఎలాంటి హడావిడి లేకుండా సైలెంట్ గా విడుదలైన ఈ మూవీ రికార్డు స్థాయిలో వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఇప్పటి వరకు ఈ సినిమా ఎలాంటి పబ్లిసిటీ లేకుండానే రూ.200 కోట్ల మార్కుని రీచ్ కావడం విశేషం. వరుసగా రెండు సినిమాలు రూ.200 కోట్లు రాబట్టడంతో మోహన్ లాల్ తన పారితోషికాన్ని పెంచేశారట. సినిమాకు గతంలో రూ.5. నుంచి 6 కోట్లు మాత్రమే తీసుకునే ఆయన ఈ రెండు సినిమాల వసూళ్లతో తన పారితోషికాన్ని ఇక నుంచి రూ.20 కోట్లకు పెంచేశారట. అంతే కాకుండా గల్ఫ్ ఓవర్సీస్ రైట్స్ కూడా అడుగుతున్నారట. దీంతో ఈ లెక్కలేంటీ లాలిటన్ అని మలయాళ ప్రొడ్యూసర్లు వాపోతున్నారట.

### మడత పడిన నడుముతో దేవియాని
### గ్లామర్ ట్రీట్ ఎక్స్ప్రెషన్స్, ఆ అటిట్యూడ్



ఇన్ స్టాగ్రామ్ లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్ లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్ కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్ తో ఫోటోషూట్ కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్ లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్ లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'సైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్ లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్ కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ



పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్ లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్ లో ఒక మంచి పాత్రతో రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్ తో పాటు పెర్ఫార్మెన్స్ ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్ లో కూడా ఆమె స్టన్నింగ్ గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టిన రోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్ కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉండే బ్యూటీ. ఇన్ స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.



# స్టార్ హీరోల రిలీజులు గందరగోళంలో!



ఇదే ఏడాది పక్కాగా రిలీజ్ అవ్వాల్సిన స్టార్ హీరోల సినిమాలు చాలా ఉన్నాయి. కానీ వాటి రిలీజ్ లలో సరైన క్లారిటీ లోపిస్తుంది. ఏ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. భారీ అంచనా లున్న సినిమా రిలీజ్ లపై స్పష్టత లేకపోవడంతో టైర్ -2, టైర్ -3 హీరోల చిత్రాలు ఎప్పుడు రిలీజ్ చేసుకోవాలో వాళ్లకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

ఒసారి ఆ వివరాల్లోకి వెళ్తే మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న -%-విశ్వంభర - జనవరిలో రిలీజ్ అనుకున్నారు. కానీ రిలీజ్ అవ్వలేదు. వాయిదాకి ఎన్నో కారణాలు తెరపైకి వచ్చాయి. చివరిగా తేలింది ఏంటంటే? సీజీ వర్క్ ఎక్కువగా ఉండటంతో అనుకున్న టైమ్ లో ఆ పనులు పూర్తికాక వాయిదా వేశారు. ఇప్పటికీ సీజీ జరుగుతూనే ఉంది. జనవరి తర్వాత మార్చి, ఏప్రిల్ రిలీ అవుతుందన్నారు. అదీ జరగలేదు. కొత్తగా జూన్, ఆగస్టు...అక్టోబర్ అంటూ ప్రచారం మొదలైంది. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న రాజాసాబ్ పరిస్థితి ఇంతే. అదిగో రిలీజ్...

ఇదిగో రిలీజ్ అనే ప్రచారం తప్ప రిలీజ్ అవ్వ డం జరగలేదు. ఆ సినిమా ఏ స్టేజ్ లో ఉందో? ఎలాంటి అప్ డేట్ లేదు. అలాగే యంగ్ హీరో తేజ సజ్జా %-% మిరాయ్ - కూడా రిలీజ్ తేదీ రివీల్ చేయలేదు. సినిమాకి సంబంధించి అప్ డేట్ కూడా లేదు. ఇంకా అనుష్క ప్రధాన పాత్రలోన్న %-%ఘాటీలో తెరకెక్కు%-% రిలీజ్ పై స్పష్టత లేదు. చిత్రీకరణ పూర్తయిన యూనిట్ అంతా కామ్ గా ఉంది. దీంతో బ్యాకెండ్ లో ఏం జరుగుతుందో తెలియ లేదు.

అలాగే మాస్ రాజా రవితేజ %-%మాస్ జాతర - మేకర్స్ కూడా సైలెంట్ గానే ఉన్నారు. రిలీజ్ విషయంలో క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ సినిమాల రిలీజ్ లపై ఓ క్లారిటీ వస్తే తదుపరి సినిమాలు ఎప్పుడు? రిలీజ్ డేట్లు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620